నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 5 ఫిబ్రవరి 2025 | పేజీలు 8




# ర్యాంకులకు కేరాఫ్ 'శ్రీప్రతిభ'

**43 ఏళ్ళ సుదీర్ఘ విద్యా ప్రయాణంలో ఉజ్వల భవితకు బాటలు**

**ఒంగోలులో ఘనంగా శ్రీ ప్రతిభ, శ్రీగురుదత్త వార్షికోత్సవ వేడుకలు**

**ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్**

**అధునాతన విద్య, మెరుగైన వసతి, రుచికర భోజనంలో రాజీపడం: ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల 43వ, శ్రీ గురుదత్త ఉన్నత పాఠశాల 18వ వార్షికోత్సవ వేడుకలు ఒంగోలులోని పేర్నమిట్ట క్యాంపస్‌లో మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయకుమార్, మేయర్ గంగాడ సుజాతలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకను ప్రారంభించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ 43 సంవత్సరాల నుంచి ఒక విద్యా వ్యవస్థను నిర్వహించడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. శ్రీ ప్రతిభ వెంకటేశ్వర్లు పేద విద్యార్థుల పట్ల ఎంతో ఉదారతతో వ్యవహరించడం మంచి లక్షణమని చెప్పారు. స్వయంగా నేను ఎంతో మందిని సిఫారసు చేయగా వారికి ఫీజులు తగ్గించి విద్యను బోధించారన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మా తాతగారైన దామచర్ల ఆంజనేయులు కాలం నుంచి నల్లూరి వెంకటేశ్వర్లుతో మా అనుబంధం కొనసాగుతుందన్నారు. 43 సంవత్సరాల ప్రతిభ కాలేజీ ఏటేటా ర్యాంకులు సంపాదించుకోవటం ఎంసెట్, జెఈఈలలో ఉత్తమ ర్యాంకులను సంపాదించడం అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యే బి.యన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం ఈ

మిగతా 8లో





## వైభవంగా రథసప్తమి

**వెండి రథంపై దర్శనమిచ్చిన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి**

**పూజల్లో ఎమ్మెల్యే కందుల, సబ్ కలెక్టర్ పూజా, ఎస్పీ దామోదర్**

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో మంగళవారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో గొలమారి శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సప్తవాహనాలపై శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి నాలుగు మాడవీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం వెండి రథంపై శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, సబ్ కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా

మిగతా 8లో

# డిజేఆర్ ట్రస్ట్ మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

**ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు**

**600 మందికిపైగా ఉచిత వైద్యసేవలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎన్ఆర్ కాన్సర్ హాస్పిటల్, చైతన్య కార్డియాక్ సెంటర్, స్మార్ట్ విజన్ సహకారంతో పిఏజీ కల్యాణ మండపంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఆయన సతీమణి నాగసత్యలు ప్రారంభించారు. డిజేఆర్ ట్రస్ట్ చైర్మన్ కుమారి అనిషా లక్ష్మి మెడికల్ క్యాంపును పర్యవేక్షించారు. ఈ క్యాంపులో 610 మందికి పైగా ఉచిత వైద్య సేవలు పొందారు. హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌తో పాటు క్యాన్సర్ కారక ఇతర పరీక్షలు కూడా నిర్వహించారు. చైతన్య కార్డియాక్ ఆధ్వర్యంలో బీపీ షుగర్ ఈసీజీ పరీక్షలు నిర్వహించి ముందలను ఉచితంగా అందజేశారు. స్మార్ట్ విజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, శుక్ల పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సీనియర్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ రఘునందన్ రావు, సీనియర్ సర్జికల్ అంకాలజిస్టులు డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ దీప్తి, కార్డియాక్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ శివకృష్ణ, కంటి విభాగంలో డాక్టర్ నాగ మాధురి, తదితరులు వైద్య సేవలు అందించారు.



## జీవనశైలిలో మార్పులతో క్యాన్సర్ నివారణ: కలెక్టర్ జె.వెంకటమురళి

8 లో...



మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్‌భవన్ హాల్‌లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో 'ప్రధానమంత్రి ఈ-బస్ సేవా పథకం' పలు అంశాలపై చర్చించిన గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధులు, ఇతర కమిటీ సభ్యులు.

## కంటిచూపు లోపం పెన్షన్‌దారులకు పునః పరిశీలన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో రెండవ విడత విజువల్ స్క్రీనింగ్ టెస్ట్ అసెస్మెంట్ సామాజిక పెన్షన్స్ పునః పరిశీలన కేంద్రం పరీక్షలు మంగళవారం పిట్టల వాని పాలెం మండల పరిధిలోని కంటి చూపు లోపం సామాజిక పెన్షనర్లకు తనిఖీ చేశారు నరసరావుపేట డాక్టర్ సురేష్ కుమార్, తెనాలి డాక్టర్ చిన్నమ్మ. ప్రతీ ఒక్కరికీ కంటి చూపు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్ కు ఏరియా వైద్యశాల కు సిఫార్సు చేశారు.

## వార్డులలో పురపాలక సంఘం స్పెషల్ డ్రైవ్ నిర్వహణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం పరిధిలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి 1 వ వార్డు రామ కృష్ణ పురం, 7 వ వార్డు,12 వ వార్డ్ పటేల్ నగర్, 19 వ వార్డు భావనారాయణ స్వామి ఆలయం, 25 వార్డు విజయలక్ష్మి పురం నందు నిర్వహించారు. ఈ ప్రత్యేక పారిశుధ్య డ్రైవుల నందు పట్టణం మొత్తం కూడా పారిశుధ్య మెరుగుపడే విధంగా ఒక ప్రణాళిక రూపొందించి తగన నుగుణంగా పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీలలో పూడిక తీత పనులు, దోమల నియంత్రణకు ఫాగింగ్ నిర్వహించడం, రోడ్ల మార్జిన్ ల నందు పిచ్చి మొక్కల తొలగింపు, లార్వా నియంత్రణకు ఆయిల్ బాల్స్ ను ఈ ప్రత్యేక డ్రైవ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణ ,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ ఏఇ బొలగానికి కృతజ్ఞతలు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 18 వ వార్డు సత్యనారాయణపురం రైల్వే స్టేషన్ ఎదురు గా గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వీధిలో కరెంటు వైర్లు కానరాని విధంగా చెట్లు పెరిగి గాలికి వైర్లు కలిసి నిప్పురవ్వలు వస్తున్నాయని తెలుపుగా వెంటనే ఏ ఈ బొలగాని సాయి శ్రీనివాస్ యుద్ధ ప్రాతిపదికన చెట్లు కొమ్మలు లైన్మెన్ సిబ్బంది ద్వారా తొలగించారు. స్థానిక ప్రజలు విద్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరా నగర్‌లో చోరీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇందిరా నగర్ రెండవ లైన్ 4వ వార్డులో చందలూరు మస్తాన్ రెడ్డి ఇంట్లో ప్రభుత్వ వైద్యశాలలో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్న పాల్తి రాజేష్ అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. భార్య కుమారుని వైద్యం నిమిత్తం గుంటూరులో ఉండగా పాల్తి రాజేష్ గత రాత్రి ప్రభుత్వ వైద్యశాల దోర్నాలలో నైట్ డ్యూటీ నిర్వహిస్తూ ఉండగా ఇదే అదనుగా భావించి దొంగలు ఇంటి కట్టాజనం తాళాలను బీరువా తాళాలను పగలగొట్టి బీరువాలోని పదివేల రూపాయలు నగదు రాజేష్ కుమారునికి చెందిన రెండు బ్రాస్లెట్లు, 4 ఉంగరాలు, చిన్న బాబుకు చెందిన ఐదు ఉంగరాలు దొంగలు దొంగలించారని తెలియజేశారు. పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ దొంగతనం జరిగిన ఇంటిని పరిసరాలను క్లూస్ టీంతో కలిసి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని ఎస్సై వి.మహేష్ దర్యాప్తు చేపట్టారు.

# జ్వాలా తోరణం పుస్తకం ఆవిష్కరించిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీ శ్రీ మహాప్రస్థానం తెలుగు సాహిత్య రంగాన్ని కుదిపివేసింది. తెలుగువారిని కదిలించి వేసింది. అందులోని అక్షరాలే కత్తులుగా, ఈటెలుగా మారి, బడబాగ్నిని రగులుస్తాయి. పేదవాళ్ల కన్నీళ్లు తుడుస్తాయి. ఎందరికో స్వాంతన కలిగిస్తాయి. అది భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తుంది. అటువంటి మహాప్రస్థానాన్ని నేటి యువత పఠించి,స్ఫూర్తి పొందడం ఎంతైనా అవసరం.మహాప్రస్థానం 75 వసంతాల సందర్భంగా శ్రీ శ్రీ సాహిత్య నిధి వారి ప్రచురించిన జ్వాలాతోరణం పుస్తకాన్ని మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అధ్యక్షత వహించారు. జిల్లా అదనపు ఎస్పి. టి పి విఠలేశ్వర్ పుస్తకావిష్కరణ చేశారు. విజయవాడ శ్రీ శ్రీ సాహిత్య అధినేత కవి సింగంపల్లి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభలో శ్రీ శ్రీ జాతీయ పురస్కార గ్రహీత అడుసుమిల్లి మల్లికార్జున ను అదనపు ఎస్పి సత్కరించారు.కార్యక్రమంలో చిత్రకారుడు జీవి, ఉపాధ్యాయులు ఎన్ రామకృష్ణ, అధ్యాపకులు అబ్దు ల్ కలాం, గురజాల శ్రీనివాస రావు, ఇక్కుర్తి శ్రీనివాస్, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ, మానవత కార్యదర్శి ఎం.ప్రస న్నాంజనేయులు, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో అధికమవుతున్న మరణాలు




నగరం, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి ప్రభావం అధికంగా వున్నందున ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని, దీని నివారణకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా రూపుమాపి, తీసుకునే ఆహారంపట్ల జాగ్రత్త వహించాలని స్థానిక సిహెచ్‌సి చీఫ్ సర్జన్ డాక్టర్ జి. మధుప్రభాకర్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, జంతు శాస్త్ర, ఆక్వా కల్చర్ శాఖల ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ డే నిర్వహించారు. ప్రధాన వక్తగా డాక్టర్ ప్రభాకర్‌బాబు పాల్గొని మాట్లాడుతూ ప్రారంభ దశలో వ్యాధిని నిర్ధారించగలిగితే క్యాన్సర్ మహమ్మారిని తుదముట్టించవచ్చంటూ కళాశాల విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్గించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వివి వెంకటేశ్వరరావు, సిహెచ్‌సి వైద్యులు ఎస్. దినేష్, కళాశాల అధ్యాపకులు ఎంవి శివయ్య, డాక్టర్ సురేష్‌బాబు, వి. సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కువ్వారపు యేసురత్నంకు డాక్టరేట్ ప్రదానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 'రామాపట్నం బాప్టిస్ట్ థియోలాజికల్ సెమినరి (ఆర్‌బిటిఎస్)' 150వ వార్షికోత్సవము, ఆర్‌బిటిఎస్ మాజీ అధ్యక్షులు రెవ. డా.పులుకూరి మైకేల్ సుకుమార్ 75వ జన్మదినోత్సవం సందర్భంగా 50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎబిఎఫ్ఎంఎస్ (అమెరికన్ బాప్టిస్ట్ ఫారిన్ మిషన్ సొసైటీ)వారు సోమవారం 3వ తేదీ కందుకూరులోని ఎబిఎం కాంపౌండ్ నందు టి.బి.సి.సి ఎబిఎఫ్ఎంఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ సంఘాలలో 25 సంవత్సరాలుగా తమ సేవలందించిన సంఘ కాపరులను గుర్తించి 137 మంది బాప్టిస్ట్ సంఘా కాపరులకు గౌరవ డాక్టరేట్ అందజేశారు. ఈ కోవలోనే కంభం ఫీల్డ్‌లో తెలుగు బాప్టిస్ట్ సంఘాలలో సంఘకాపరిగాను, ఫైనాన్స్ కమిటీ డైరెక్టర్ గాను, ప్రస్తుతం గత 5 సంవత్సరాలనుండి కంభం ఫీల్డ్ ప్రెసిడెంట్ గాను చేసిన సేవలను గుర్తించి రెవ.కువ్వారపు యేసు రత్నంకు గౌరవ డాక్టరేట్ అందజేశారు. తోటి పాస్టర్లు, స్నేహితులు, యేసురత్నం కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఎఫ్ఎంఎస్ ట్రెజరర్ పులుకూరి సుజయ్, టి.బి.సి.సి ప్రెసిడెంట్ రెవ. పి. భాగ్యానంద్, జనరల్ సెక్రటరీ రెవ. టి.శిఖామని, ట్రెజరర్ రెవ. ఎం.ప్రసాద్, జార్జి, పలువురు సంఘ కాపరులు, ఆయా ఫీల్డ్ కార్యవర్గ సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు.

# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి సీఐ జి.సోమశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్ఐ ప్రేమ్ కుమార్ సిబ్బంది కొండేపి నుండి పెరిదేపికి వెళ్లే దారిలో రంగసాయి వాగు దాటిన తర్వాత యాక్సిడెంట్స్ నిరోధించుటలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ముళ్ళపొదలను చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు మోటర్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనం నడుపు సమయంలో ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటించాలని సూచించారు. ట్రాక్టర్లలో ప్రయాణం చేసేటప్పుడు డోర్లు ఓపెన్ చేయరాదన్నారు. ఆటో లో పరిమితికి మించి ఎక్కించి వాహనాలు నడపరాదని అదే విధం గా అతివేగంతో వాహనాలు నడిపడం వలన తనకు గాని ఇతరులకు గాని ప్రాణ నష్టం కలిగే అవకాశం ఉన్నదన్నరు ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్‌ను పాటిం చిన ట్లయితే యాక్సిడెంట్లను నిరోధించవచ్చని ఆయన తెలియజేశారు.

# జాతీయ స్థాయి పోటీల్లో దోర్నాల విద్యార్థులకు స్వర్ణ పతకం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు షేక్ అర్షద్ బాషా (10వ తరగతి), షేక్ రఫీ (పూర్వ విద్యార్థి), షేక్ అబ్దుల్ కపిల్ (9వ తరగతి) అండర్ - 19 విభాగము నందు జాతీయ స్థాయి వాలీబాల్‌లి ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి అద్భుతమైన ప్రతిభను కనపరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి నారాయణరెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి.నాగమూర్తి, మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్ రామానాయక్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి వేదిక ఈ జాతీయ స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలు ఢిల్లీ నగరంలో గత నెల జనవరి 28 నుండి 30వ తేదీ వరకు జరిగిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనపరిచి.గోల్డ్ మెడల్స్ కప్ మెరిట్ సర్టిఫికెట్స్ కైవసం చేసుకుని, విజయభేరి మ్రోగించి పాఠశాల ఘనతను ఘనంగా చాటారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. హర్షం వ్యక్తం జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి పసిడి పతకాన్ని కైవసం చేసుకోవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీలకు తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్‌ను, హెచ్.రామా నాయక్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.నారా యణ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ వి.నాగమూర్తి, సీనియర్ ఉపాధ్యా యులు విజయ మాణిక్యం, అనసూయ దేవి, కిరణ్ కుమార్, పోలయ్య, మీటే నాయక్, వెంకట శివకుమారి, చంద్రమౌళి, శిరీష రాణి, ఆంజనేయులు, ఆవులయ్య, లక్ష్మి నారాయణ, మారుతి, రమణమ్మ, ఉపాధ్యాయేతర సిబ్బంది అక్బర్ బాషా, సుబ్బారెడ్డి, మధు, సౌజన్య, సౌమ్య, గ్రామస్తులు అభినందనలు తెలియచేశారు.

## ఎస్పీ దామోదర్‌ను కలసిన టీడీపీ నేతలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల సాధారణ తనిఖీల్లో భాగంగా పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో పుష్పగుచ్చాలతో అభినందనలు తెలియజేసిన పెద్ద దోర్నాల తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఏరువా మల్లిఖార్జున రెడ్డి, టీడీపి రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, తెలుగుయువత నాయకులు బట్టు. రిత్విక్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మంజుర్, రామ్‌శెట్టి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజా గెలుపునకు కృషి చేయాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కూటమి పార్టీల అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికలలో బరిలో నిలుచున్న అలపాటి రాజా గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చెప్పారు. మంగళవారం కొల్లూరు గ్రామంలోని రీ క్రియేషన్ క్లబ్లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి కార్యకర్త డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు.

## అపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయలక్ష్మీపురం 1వ వీదిలో గల భావన అపార్ట్మెంట్ లో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.1వ ఫ్లోర్ లో నివాసం ఉంటున్న డి విజయలక్ష్మి వంట గదిలో ఆవిరి బయటకు పంపించే ఎలక్ట్రిక్ చిమ్నీ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆహుతి ఇవ్వడం వలన మంటలు ఎగసి పడడంతో స్థానికులు బాపట్ల అగ్ని మాపక కేంద్రం కు చరవాని ద్వారా తెలుపగా కారణాలు తెలుసుకొని వారికి ముందు కరెంట్ మీటర్ ఆపి ఇసుకని మంటపై చల్లమని సూచనలు చేశారు. సూచనలు అనుసరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు స్థానికులు. ఘటన స్థలానికి జిల్లా అగ్ని మాపక అధికారి వై.వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ రాంబాబు ఇరువురు సిబ్బందితో కలసి పరిశీలించారు. ప్రమాద నష్టం అంచనా వేసి సుమారు 15000 ఉంటుందని తెలిపారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే ఇసుకతో గాని పొడి పిండి కానీ మంటలపై చల్లితే అదుపులోకి వస్తుందని స్థానికులకు అవగాహన కల్పించారు.





# వైభవంగా 'భద్రావతి సమేత, బావనా ఋషి' కళ్యాణం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భద్రావతి సమేత భావనా ఋషి దేవస్థానం నందు స్వామి వారి తిరుణాల సందర్భంగా రెండవ రోజు మంగళ వారం భద్రావతి అమ్మవారు భావనా ఋషి స్వామివార్ల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛ రణతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌరవ సలహా దారులు తాటికొండ వెంకట సుబ్బారావు, అధ్యక్షులు దొంతు వెంకటరావు, ప్రధాన కార్యదర్శి జట్ల మురళీధర్, కోశాధికారి వాసి వెంకటేశ్వర్లు, పద్మశాలీల పెద్దలు బండి వెంక టేశ్వర్లు, నలుమోలు హరిప్రసాద్, ఉపాధ్యక్షులు దొంతు సోమయ్య, ఉపకోశాధికారి బండి రామకృష్ణ, చింత క్రింది అశోక్ కుమార్, కడవా రామకృష్ణ, పుత్తూరు ఆంజనేయులు, నూకల రాఘవ, చింతగింజల శ్రీనివాసరావు, నూకల నాగలక్ష్మి, పర్వతం రాజ్యలక్ష్మి, మరియు కమిటీ సభ్యులు, మార్కండేయ సంఘం వారు మహిళలు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

# గోవింద నామస్మరణతో మారు మ్రోగిన "చీమకుర్తి"



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రథసప్తమి సందర్భంగా శ్రీ కలియుగ వైకుంఠ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి నగరోత్సవం చీమకుర్తిలో గోవింద స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చీమకుర్తి పురవీధులు గోవింద నామస్మరణతో మార మ్రోగాయి. స్థానిక హర క్షేత్రం నుంచి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని మంగళవారం ఉదయం పూలమాలలతో విశేషంగా అలంకరించి స్వామివారిని చీమకుర్తి పురవీధులలో వైభవంగా నగరోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో భక్తులు పాల్గొని స్వామివారికి టెంకాయ కర్పూరం సమర్పించారు ఈ కార్యక్రమానికి పంతులు వేదమంత్రాలతో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి, సోమ శేషారావు, కోట రామారావు, నూకల రాఘవ, దొంతు సుధాకర్, వాసి కొండలు, మాధవ, ప్రసాదు, గోవింద స్వాములు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన కొమ్ము సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల కోరిక అయిన, ఎస్సీ రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం ఏ,బి,సిలుగా, వర్గీకరించటం పట్ల అభినందనలు తెలియజేస్తున్నామని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. మంగళ వారం ఒంగోలులోని ఎం.ఎస్. పి.ఎస్. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ఆమోదం తెలుపుతూ 30 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్లను వర్గీ కరించాలని పోరాటం చేస్తున్నామని, దాని అంతిమ ఫలితం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీ కరణలను ఆయా రాష్ట్ర ప్రభు త్వాలు చేసుకోవచ్చని తెలియ చెప్పిన విధంగానే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్ట మొదటిగా రాష్ట్రంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి, ఎస్సీలోని 59 కులాల అభిప్రాయాలను పరి గణనలోకి తీసుకొని, ఆ నివేదికను ప్రభుత్వానికి అందించడం జరిగిందన్నారు. దీనిని రాష్ట్ర మంత్రివర్గంలో ఆమోదించుకొని, అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏ,బి,స లుగా వర్గీకరించటం చారిత్రాత్మక అంశమని పరిగణించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ పోరాట సమితి తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి ఎస్ నాయకులు త్యాగరాజు మాదిగ, జయరాజు మాదిగ, బాలాజీ మాదిగ, సురేష్ మాదిగ, యేసొబు మాదిగ, శేఖర్ మాదిగ, సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా రథసప్తమి వేడుకలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో వేంచేసి ఉన్న కలియుగ దైవం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రధానార్చకులు వెంకటరమణ దీక్షితులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు, అనంతరం స్వామివారిని పల్లకిలో మహిళా భక్తులు మోస్తూ గ్రామం మొత్తం ఊరేగింపుల జరిపారు. ఈ కార్యక్రమంలో కనమర్ల పూడి శివకుమార్, సాతులూరి నాగేశ్వరరావు మహిళా భక్తులు పాల్గొన్నారు.



# దుమ్ము, ధూళితో ప్రమాదాలు

### వాహనదారులకు ఇబ్బందికరంగా మారిన వైనం

చీమకుర్తి, మేజరన్యూస్: ఒంగోలు - కర్నూలు రోడ్డు రామతీర్థం ప్రాంతంలో వాహనాల రాకపోకలకు దుమ్ము ధూళి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చుట్టుప్రక్కల క్వారీలో నుంచి వచ్చే భారీ వాహనాలు, డంపర్లు తిరగటం వలన రోడ్డు దుమ్ము దూళి లేచి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. దుమ్ము ధూళి వలన పర్యావరణం ఈ ప్రాంతంలో కలుషితం అవుతుంది. పర్యావరణ శాఖ పనిచేస్తుందా లేదా అనేది ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. మీ రోడ్డుపై కనిగిరి, మార్కాపురం, శ్రీశైలం, కర్నూలు పట్టణాలకు బస్సులు వెళుతూ ఉంటాయి. పశ్చిమ ప్రాంతానికి ముఖద్వారం. ఈ ప్రాంతంలో దుమ్ము, దూళి వలన వాహనాలు నడిపే డ్రైవర్లు రాత్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో దుమ్ము, దూళి లేవకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టే విధంగా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

# నేడు కేంద్ర బడ్జెట్ కాఫీలు దగ్ధం

**- చుండూరి రంగారావు -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ నాయకుల జేఏసి సమావేశం ఒంగోలులోని ఎల్‌బిజీ భవన్‌లో జరిగింది. ఏపి రైతు సంఘ జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంత్ బాబు అధ్యక్షతన కార్యక్రమంలో ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడారు. జాతీయ స్థాయి ఎస్‌కెఎం, ట్రేడ్ యూనియన్‌ల పిలుపు మేరకు ఈ ఏడాది ఫిబ్రవరి 1న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులు, రైతు కూలీలను విస్మరించి మధ్యతరగతి పేరున ఉద్యోగ వర్గాలకు, కార్పొరేట్‌కే చేయడానికి నిరశిస్తూ బడ్జెట్ కాపీలను దహనం చేయనున్నట్లు తెలియ జేశారు. చర్చి సెంటర్ నుండి బడ్జెట్ కాఫీలు దహన కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు చిట్టిబాటి వెంకటేశ్వర్లు, భీమవరపు సుబ్బారావు, వి. బాలకోటయ్య, శ్రీనివాసులు, టి. రాము, పమిడి వెంకటరావు, కంకణాల ఆంజనేయులు, వి. మోజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆశయాలు, లక్ష్యాలు నవ్య ప్రపంచాన్ని సృష్టించగలవు

### అధికార భాష సంఘం మాజీ అధ్యక్షులు పొట్లూరి




పొదిలి, మేజర్ న్యూస్: మంచి ఆశయాలు లక్ష్యాలు నవ్య ప్రపంచాన్ని సృష్టించగలవని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, జానపద అకాడమీ అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ అన్నారు. స్థానిక శ్రీ వీరిశెట్టి విద్య సంస్థలలో జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మంచి ఆశయం, మంచి ఆదర్శం, సిద్ధాంతాల కోసం నిరంతరం శ్రమిస్తే విజయం సాధించవచ్చు అన్నారు. విశిష్ట అతిథిగా ఇచ్చేసిన తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రమ, కృషి లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్లు వెదకటం లాంటిదని అన్నారు. కృషి పట్టుదలతో చదవాలని సూచించారు. బెల్లం కొండ విద్యాసంస్థల విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాస్ రావు, బెల్లంకొండ విజయలక్ష్మిలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు స్వాగత ఉపన్యాసం చేశారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# ఘనంగా రథ సప్తమి వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలో రథ సప్తమి వేడుకలను భక్తి శ్రద్ధలతో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గృహాల ముందు మహిళలు రథం ముగ్గులు వేసి రంగులతో ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. రథసప్తమి పర్వదిన సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు చిన్న శేష వాహనంపై స్వామి వారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవాన్ని వాహన ఉభయ దాతలు దేవకి సుబ్రహ్మణ్యం, రాజీవ్ దంపతులు ప్రారంభించారు. ఏడు వాహనముల పైన స్వామి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగినది. మహిళల కోలాట భజనలు, కులుకు భజనలు, మేళతాళములతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గోనుగుంట్ల గోపాల్, నార్లపాటి సాంబా, కొప్పరపు సత్యాలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కెజిబివి స్కూల్స్‌లో వసతులు, స్టాఫ్ కొరత, ట్రిపుల్ ఐటి, సాంకేతిక కారణంగా వాయిదా పడిన రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ గురుంచి మంత్రి లోకేష్‌తో చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ వీలైనంత త్వరలో బయోగ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తామని అన్నారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం నడికుడి-శ్రీ కాళహస్తి భూసేకరణ జరుగుతున్నా తీరు, పెండింగ్ పనుల గురించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. అలాగే ఏపిఎస్ ఆర్టీసి యండి సిహెచ్ ద్వారకా తిరుమలరావును కలవడం జరిగింది.

# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం పెద్దపీట



దర్శి, మేజర్‌న్యూస్: విభిన్న ప్రతిభావంతులుకు టిడిపి పెద్ద పీట వేస్తుందని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. విభిన్న ప్రతిభ వంతులకు మంగళవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బస్సు పాస్‌లను పంపిణి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పది రేట్లు పెన్షన్‌లు పెంచి విభిన్న ప్రతిభ వంతులకు అండగా నిలిచారాని డాక్టర్ లక్ష్మి అన్నారు. టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇంటిదగ్గర 35 మంది దివ్యాంగులకు బస్సు పాసులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి డిపో మేనేజర్ శంకర్రావు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ సందు వెంకట్రావు దర్శి నియోజకవర్గ అధ్యక్షులు పూసల ఓబయ్య, సెక్రటరీ సామేలు, శ్యాము టైసన్, ముండ్లమూరు దివ్యాంగుల అధ్యక్షులు బాబురావు, సుబ్బారావు, అమ్మ సాంబయ్య, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలసిన అక్షర విద్యాసంస్థల కరస్పాండెంట్ కదిరి



పామూరు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను మంగళవారం పామూరు అక్షర విద్యాసంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఓటరు నమోదులో ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టిసెస్ అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కదిరి బాబు రంగారావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు.

# సప్తవాహన సేవలో శ్రీవారు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రావూరుపేట శ్రీ దేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు రథసప్తమి పర్వదిన సందర్భంగా శ్రీరామ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ చెన్నకేశవ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. తదుపరి 8 గంటల నుండి సూర్య ప్రభ వాహనం, శేష వాహనం గరుడ వాహనం హనుమంత వాహనం ఉదయకాలమందు చక్రస్నానము తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రము కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, చంద్రప్రభ వాహనంపై స్వామివారిని కొలువు తీర్చి భక్తుల దర్శనార్థమై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గట్టా రమేష్, దోగిపర్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి అనుమాలశెట్టి వెంకట సురేష్, సహాయ కార్యదర్శి శిఖాకొల్లి సూర్య ప్రకాష్, కోశాధికారి దోగుబత్తి బాలకృష్ణ, సలహా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రథసప్తమికి భారీ పోలీస్ బందోబస్తు





మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణం లోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి దేవాలయములో మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరుగుతున్న మహోత్సవంలో భాగంగా రథసప్తమి సందర్భంగా అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. దేవాలయం ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, రథసప్తమి వద్ద భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను పోలీస్ అధికారులతో, ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షించి పలు సూచనలు తెలియచేసినారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేశారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్సై సైదుబాబు, రూరల్ ఎస్సై అంకమరావు, ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ రావు, ట్రాఫిక్ ఎస్సై అహరోను మరియు సిబ్బంది ఉన్నారు.

# రథసప్తమి వేడుకల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని పాత చీరాల గ్రామంలో వేంచేసుకున్న సూర్య భగవాన్ ఆలయంలో రథసప్తమి ఘనంగా జరుగుతున్నాయి. సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య రథసప్తమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు ఎమ్మెల్యేకి ఆశీర్వచనాలు అందజేశారు. చీరాల, పర్చూరు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సూర్య భగవానున్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పొత్తూరి సుబ్బయ్య, మించాల సాంబశివరావు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుల్లలచెరువులో సబ్‌కలెక్టర్ పర్యటన



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మర్కాపురం సబ్ కలెక్టర్ త్రివింగ్ నాగ్ తనిఖీ చేశారు. ఒంగోలు నుండి హైద్రాబాద్ వెళ్ళే నేషనల్ హైవే ఇటివలే వివాదంలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే అయిన సుప్రీమ్ కోర్టు నేషనల్ హైవే పనులకు అనుమతి ఇచ్చినా నేపథ్యంలో మరల చిన్న వివాదం చెలరేగింది. ఆ విషయంపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మార్కపురం సబ్ కలెక్టర్ నరాజాముల తండా గ్రామ రికార్డులను సరిగ్గా ఉన్నాయా లేవా అని పాత అండగల్, పాత 1బీ రికార్డులను పరిశీలించారు. ఈ సంధర్భంగా కార్యాలయంలోని ప్రతి గదిలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మండల కేంద్రములో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మంగళవారం పర్యటనలో భాగంగా పుల్లలచెరువు మండల కేంద్రంలోని 919 సర్వెనెంబర్ గల 7 ఎకరాల 42 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని కొందరు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారని దానిలో భాగంగానే మంగళవారం ఆ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ తక్షణమే స్పందించారు. 919 సర్వే నెంబర్‌కు సంబంధించిన రికార్డులను సబ్ కలెక్టర్ తన వద్దకు తీసుకురావాలని రెవిన్యూ సిబ్బందికి తెలియజేశాడు.

**సిబ్బంది రాక ఖాళీగా ఉన్న సచివాలయం-2**

పుల్లలచెరువు తాసిల్దార్ కార్యాలయమునకు వచ్చిన మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ ఆకస్మికంగా పుల్లలచెరువు-2 సచివాలయాన్ని తనిఖీ చేశారు. సబ్ కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో సచివాలయంలో కనీసం ఒక్క ఉద్యోగస్తుడు కూడా లేక సచివాలయం మొత్తం ఖాళీ కుర్చీలు కనిపించడంతో సబ్ కలెక్టర్ ఒక్కసారిగా ఆగ్రహానికి గురయ్యాడు. వెంటనే సచివాలయం సిబ్బంది మొత్తానికి శోకాజ్ నోటీసు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట వీఆర్వో కోటేశ్వరరావు ఉన్నారు.

# నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలోని దర్శి సబ్ డివిజన్ పరిధిలోని తర్లుపాడు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ లోని లాకప్ గదులు, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జనరల్ డైరీ, రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను, క్రైమ్ మ్యాప్‌ను పరిశీలించారు. పోలీసు స్టేషన్‌లకు సంబంధించిన ఫైళ్లను, పలు రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలో నేర, శాంతి భద్రతల పరిస్థితి గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల కట్టడి, మిస్సింగ్ కేసులు ఛేదన, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారని, పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పోలీసు ప్రతిష్టను పెంచే విధంగా మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు, సిబ్బంది ఉన్నారు.

# ఫలించిన తెదేపా పట్టణ అధ్యక్షుడి పోరాటం



బాపట్ల మేజర్‌న్యూస్: కబ్జాకు గురైన తెదేపా కార్యాలయ సంబంధిత స్థలం కొరకు పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు చేసిన పోరాటానికి ఫలితం దక్కింది. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ రామాంజనేయులు పత్రికా సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు, అక్రమ రిజిస్ట్రేషన్ కు అనుసరించిన విధానాలు తెలియపరిచారు. బాపట్ల పట్టణం శ్రీనివాస నగర్ సర్వేనెంబర్ 969/1 గల 9.5 సెంట్లు గల భూమిని మొవ్వ సుబ్బారావు వారసుడు హరీష్ తెలుగుదేశం పార్టీ మీద ఉన్న అభిమానంతో పూర్వికులు నుంచి సంక్రమించిన భూమిని తెలుగుదేశం పార్టీ భవన నిర్మాణం కొరకు విరాళముగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు మీద 2911/2000 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలు అధినేతకు అందజేశారు. సదరు ఆ భూమిని ఫోర్జరీ సంతకములతో తప్పుడు ధ్రువీకరణ పత్రములతో బాపట్ల పట్టణం వెంగల్ విహార్ చెందిన మార్పు సతీష్ పేరు మీద తల్లి మార్పు నిర్మలాదేవి దాఖలు రాసినట్లు రిజిస్ట్రేషన్ నెంబర్ 3189/ 2011 గా రిజిస్ట్రేషన్ చేయించగ సదరు విషయంపై అప్పటి ఎమ్మార్వో వైఎస్ వి కే జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదును బాపట్ల పోలీస్ స్టేషన్ నందు సర్వే నెంబర్ 71/2011 అండర్ సెక్షన్ 120 బి 420,467,468,472 ఇండియన్ పీనల్ కోడ్ క్రింద కేసు నమోదు పరిచి ఆ కేసులో ముద్దాయిలుగా ఉన్న మార్పు సతీష్, మార్పు నిర్మలాదేవి, మార్పు యోహాన్, సాక్షులుగా ఉన్న జోగి సత్యానందం, గుజ్జర్లపూడి ఏసోబు, ఆ డాక్యుమెంట్ తయారుచేసిన డాక్యుమెంట్ రైటర్ నందనం నరసింహారావు ను అరెస్టు చేసి రిమాండ్ పంపించారని అయినప్పటికీ ఆ పత్రాన్ని అనుసరిస్తూ కారుమూరి సత్యవేథం, బుడ్డి శ్రీనివాసరావు, నక్కల లలిత, కోటా శివారెడ్డి, ఉప్పాల కోటేశ్వరరావు, నక్కల సత్తార్ రెడ్డి, నందనం నరసింహారావు వీరందరూ కలసి తెలుగుదేశం పార్టీ భవన నిర్మాణం కొరకు కేటాయించిన స్థలమును కాజేయాలని దురుద్దేశంతో నకిలీ దస్తావేజులను అసలు దస్తావేజులుగా చూపిస్తూ సుమారు 7 అక్రమ రిజిస్ట్రేషన్ లకు పాల్పడ్డారని సదరు బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు .



## వాహన సేవల్లో పొన్నూరు శ్రీనివాసులు వ్యాఖ్యానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలోని గోవిందరాజ స్వామి దేవస్థానంలో రథసప్తమి సందర్భంగా జరుగుతున్న వాహన సేవల్లో ప్రకాశం రచయితల సంఘం అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు ఏడు వాహనాల్లో అయిదు వాహన సేవలకు ప్రత్యక్ష వ్యాఖ్యానం చేశారు. హసంస వాహన సేవ, హనుమత్ వాహన సేవ, శేషవాహన సేవ, ముత్యపు పందిరి వాహన సేవ, సర్వభూపాల వాహనసేవకు వ్యాఖ్యానాన్ని అందిం చారు. ఆయా వాహనాలు తిరుమల మాడవీధుల్లో ఊరేగితున్న సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు, వివిధ దేవతామూర్తులుగా అలంకరించుకొని స్వామి వారి వాహనం ముందు నడిచారు. దీంతోపాటు కోలాట బృందాలు, నృత్య ళాకారులు, గజాలు స్వామి వారి ముందు నడిచాయి. మేళతాళాలతో మాడవీధి సేవ అత్యంత నయనమనోహరంగా సాగింది. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి వాహన సేవను దర్శించుకున్నారు.

## రతన్‌టాటా మెమోరియల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: లేట్ శ్రీ రతన్ టాటా మెమోరియల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆవిష్కరించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రకాశం జిల్లాలోని చెస్ క్రీడాకారులందరూ ఈనెల 9వ తేదీన ఆదివారం హైదరి క్లబ్లో జరగబోయే ఓపెన్ చెస్‌టోర్నమెంట్‌కి పాల్గొనవల్సిందిగా నిర్వహకులు ఆర్గనైజర్ కమిటీ కందుల కోటేశ్వరరావు, జెకె రాజు, కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవరావు, దొడ్డ శేఖర్, పూసపాటిబుజ్జి, శీనులు కోరారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే బిఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో సంతనూతలపాడు మండలం గుమ్మళంపాడు గ్రామానికి చెందిన బొడ్డపాటి శేషమ్మకి రూ.1,05,343 లక్షల రూపాయలు, మైనంపాడు గ్రామానికి చెందిన వలేటి రామాంజనేయులుకి 35,276 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ అందచేశారు.



# శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో ఆదిత్యహోమం



### శ్రీగిరికి రథసప్తమి శోభ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారికి సూర్య ప్రభ వాహన సేవను నేత్ర పర్వంగా నిర్వహించారు. సూర్య ప్రభ వాహనం పై విశేష అలంకరణలో కొలువు తీరిన శ్రీవారిని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించి భక్త్యంజలులు సమర్పించారు.

ఆదిత్య హెూమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## భీమలింగేశ్వర స్వామిని తాకిన సూర్యకిరణాలు



పంగులూరు, మేజర్‌న్యూస్: మాఘ మాస శుద్ధ సప్తమి రథసప్తమి రోజున పంగులూరులోని శ్రీ పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో సూర్యకిరణాలు స్వామివారి విగ్రహాన్ని తాకాయి. కొన్ని ప్రత్యేక రోజుల్లో మాత్రమే స్వామివారిపై సూర్యకిర ణాలు ప్రసరిస్తాయని తెలిపారు. వారం రోజులు పాటు ప్రతినిత్యం ఉదయం ఏడు గంటల పది నిమిషాలకు సూర్యకిరణాలు నందీశ్వరుని తాకుతూ భీమలింగేశ్వర స్వామిపై ప్రకాశిస్తాయని దేవస్థాన అర్చకులు తెలియజేశారు. ఈవిశేషాన్ని చూడడానికి మంగళవారం అత్యధికసంఖ్యలో భక్తులు దేవాలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. రథసప్తమి సంద ర్భంగా స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భీమ లింగేశ్వర స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.



## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గురవారెడ్డి కుటుంబానికి పరిహారం

### రూ.5లక్షల చెక్కును అందజేసిన మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కొండపి మండలం దాసిరెడ్డిపాలెంనకు చెందిన కాటంరెడ్డి గురువారెడ్డి కుటుంబ సభ్యులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం పరిహారం అందజేశారు. గత సంవత్సరం ఆగష్టు 14వ తేదీన గురవారెడ్డి విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఘటన గురించి తెలుసుకున్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఈ విషయాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ప్రభుత్వం మృతుని కుటుంబానికి రూ.5లక్షల పరిహారం మంజూరు చేసింది. ఆ చెక్కును నేడు తూర్పు నాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారెడ్డి కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయాలి

### పోలీసుస్టేషన్, రికార్డుల తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల పట్ల కలుగు అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్‌ను సాధారణ తనిఖీలు భాగంగా పోలీస్ స్టేషన్ మంగళవారం తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య



పరిష్కరించాలని అన్నారు. స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలుగు అనర్ధాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నివారణ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సాధించాలి. ఒక్క సీసీ కెమెరా ద్వారా 100 మంది పోలీసులతో సమానం. మంగళవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ పరిసర ప్రాంతాలు. పోలీస్ పాతక్వార్టర్స్ సిబ్బంది పనితీరు, విధులు ముఖ్యమైన కేసులో దర్యాప్తు. వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సదరుకేసుల చేదింపునకు. దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర చాలా ముఖ్యమైనది. ప్రజలకు సీసీ కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను విస్తరిస్తూ కెమెరాలు ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులు ప్రజలు పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీలు భాగంగా మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు, ఇంటలిజెన్స్ అధికారి కె.వి.రాఘవేంద్ర, పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు టీచర్ల సమస్యలు పరిష్కరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రైవేటు విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏర్పాటుచేసిన సమావేశానికి ఆహ్వానం మేరకు ప్రైవేటు టీచర్ల లెక్చరర్స్ యూనియన్ నాయకులు సమావేశం అయ్యారు. ఈ సర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్, కార్యదర్శి పోలిచర్ల రషీద్ లు రాష్ట్రవ్యాప్తంగా సుమారు మూడున్నర లక్షల మంది ప్రైవేటు టీచర్లు లెక్చరర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చట్ట ప్రకారం సిబ్బందికి కనీస వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు కల్పించడం లేదని ప్రభుత్వం నిర్దేశించిన పని గంటలకన్నా ఎక్కువ తరగతు నిర్వహించడం, సెలవు రోజుల్లో కూడా తరగతి నిర్వహించడం వల్ల అటు విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా మానసిక శారీరక ఒత్తిడికి గురై అనారోగ్యాలు పాలయ్యి కొంత మంది విద్యార్థులు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని వివరించడం జరిగింది. చాలామంది యాజమాన్యాలు అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించడం వల్ల, అనేక కారణాలతో వేధించడం వల్ల చాలామంది సిబ్బంది ఎంతో ఆవేదన పడుతున్నారని కొంత ఉద్యోగ భద్రత కల్పించడం కోసం చట్ట ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న సిబ్బంది, ప్రతి సమస్యను పరిష్కరించి వారికి అందవలసిన కనీస హక్కులను యాజమాన్యాల నుంచి కల్పించే విధంగా కింద స్థాయి విద్య శాఖ అధికారులకు స్పష్టమైన అదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు దిద్దే అంబేద్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బట్టు శ్యాంప్రసాద్, రాష్ట్ర సెక్రటరీ పొలిచర్ల రషీద్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా, విజయవాడ టౌన్ ప్రెసిడెంట్ ఎమ్.రవి బాబు, ఏలూరు జిల్లా సెక్రెటరీ ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ తేజస్విని, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై ముందస్తు అవగాహన ఎంతో అవసరం



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : క్యాన్సర్ ను ముందుగానే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకుని జీవితంలో విజయం సాధిద్దామని డాక్టర్ ఆనంద్ మోహన్ అన్నారు. మంగళవారం జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ పై విజయం సాధించడానికి క్యాన్సర్ సోకిన వారిని గుర్తించాలని సిబ్బందికి తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. ముందస్తుగా క్యాన్సర్‌ను కనుగొనడానికి స్క్రీనింగ్ చేయించుకోవాలని ఆయన అన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం పీహెచ్‌సి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలతో పీ హెచ్‌సి నుండి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన వెంట సిహెచ్‌ఓ రజిత కుమారి, పలువురు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో440వ రక్తదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ సింగరకొండ ఆధ్వర్యంలో 440 వ రక్తదాన కార్యక్రమం అద్దంకి పట్టణంలో మంగళవారం జరిగింది. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న కాకాని పాలెం నివాసి సందిరెడ్డి హనుమయమ్మ (85) కు వైద్యులు అత్యవసరంగా బి. పాజిటివ్ రక్తం ఎక్కించ వలసినది అని చెప్పగా, రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో పాత దామావారి పాలెనికి చెందిన షేక్ అబ్దుల్ మాలిక్ రక్త దానం చేశారు.దీంతో చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సహించిన 440వ రక్తదానం అయింది. చుండూరి మురళీ సుధాకరరావుని, రక్త దాత అబ్దుల్ మాలిక్ ని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని నిజాంపట్నం ఎస్సై కే .తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్స్ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల మరియు ఈవ్- టీజింగ్, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు గురించి విద్యార్థులు తెలుసుకునేలా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిలతోపాటు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముండ్రేడు గ్రామ ప్రజల తాగునీటి సమస్యకు ప్రణాళికలు సిద్ధం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎప్పటినుండో నిజాంపట్నం పంచాయతీ ముండ్రేడు గ్రామ ప్రజలకు త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినప్పటికీ ఆ సమస్య కలగానే మిగిలిపోయింది. ఎట్టకేలకు గ్రామ ప్రజలు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన మంత్రి అనగాని స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులను గ్రామానికి వెళ్లి పరిశీలించి అక్కడ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి తీర్చాలని కోరగా జడ్పిటిసి సభ్యులు నర్రాసబ్బయ్య ఆధ్వర్యంలో మంగళవారం ముండ్రేడ్ గ్రామాన్ని వారు సందర్శించి పరిశీలించారు. ప్రణాళిక ద్వారా నివేదికను తయారుచేసి త్వరలో నీటి సమస్య తీరుస్తామని వారు హామీ ఇచ్చారు.

## ముఖ్యనేతల సమావేశంలో కోన



బాపట్ల, మేజర్‌న్యూస్: తాడేపల్లి లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగు నాగార్జున, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి, పార్టీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, కురసాల కన్నబాబు, కారుమూరి నాగేశ్వరరావు, తోట త్రిమూర్తులు సహా పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి వైసీపీ నాయకులు ఎలా శంకుస్థాపన చేస్తారు?



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల గడియార స్తంభం సెంటర్లో టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. వైసీపీ నాయకులతో కలిసి మాజీ మంత్రి పాలేటి రామారావు గడియార స్తంభం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి శంకుస్థాపన చేయడంపై మంగళవారం కూటమి నేతలు అభ్యంతరం తెలిపారు. పసుపు నీళ్లతో ఆ ప్రాంతాన్ని శుద్ధి చేసిన కూటమి నేతలు పాలేటితో పాటు వైసిపి నాయకులు చిత్రపటాలను చించివేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబును ఆనాడు ఇష్టానుసారంగా దుర్భాషలాడిన వైసిపి నాయకులు నేడు ఎన్టీఆర్ పూలమాలలు వేసి దండాలు పెడతం ఏమిటని ప్రశ్నించారు. అసలు ఎమ్మెల్యేని కాదని, టిడిపి నాయకులను పక్కనపెట్టి మాజీ మంత్రి పాలేటి రామారావు వైసిపి నాయకులతో ఎన్టీఆర్ చిత్రపటానికి దండలు వేయించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. పూటకో పార్టీ మారే పాలేటి రామారావు ఊసరవెల్లి రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విటన్నిటి వెనుక బాపట్ల ఎంపీ హస్తం ఉన్నట్లు తమకు అర్థమవుతుందని చీరాలలో జాతుగుతున్న వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో గూడూరు శివరాం ప్రసాద్, కొమ్మనబోయిన రజిని, రత్నబాబు, చంద్ర, బోయిన మోషే, కాగితాల ఆంతోని, సయ్యద్ బాబు, అహ్మద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హేమవిరలేశ్వర స్వామివారి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మాఘ శుద్ధ సప్తమి మంగళవారం రథసప్తమి సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత హేమవిరలేశ్వర స్వామివారి దేవస్థానంలో సూర్యనారాయణ మూర్తికి ప్రత్యేక పూజలు జరిగాయి.సర్వరోగాలను హరించేవాడు,ఆయురారోగ్య ఐశ్వర్య కారకుడు అయిన సూర్య భగవానుని ఆశీస్సుల కోసం శ్రీ బాలా త్రిపుర సుందరి మహిళా సమాజం సభ్యులు ఈ అర్చనలో పాల్గొన్నారు.అల్లం వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కేవీ రామారావు తోడ్పాటుతో పసుపులేటి పద్మ , తూనుగుంట్ల ఝాన్సీ రాణి,నళిని,కొత్త మాను నాగలక్ష్మి రమా కుమారి,నాగరాజ, వెంకటరత్నం మల్లేశ్వరి వరలక్ష్మి కోట లింగమ్మ మాటూరి ఝాన్సీ,బాలా త్రిపుర సుందరి,వెంకట నరసమ్మ, హారిక,అద్దేపల్లి గ్రామానికి చెందిన మహిళలు ఈ సూర్యారాధంలో పాల్గొన్నారు. అనంతరం సూరి గాయత్రి హోమం జరిగింది. సూర్యారాధన ఫలితాలను గురించి బుర్లె అరుణ్ కుమారి ప్రసంగించారు.

## క్యాన్సర్ నిర్మూలనపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండలంలోని నల్లమడుగుల జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నల్లమడుగుల గ్రామంలో పాఠశాల విద్యార్థులతో గ్రామస్థులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొగాకు సిగరెట్ అలవాటు మానుకోవాలని వాటివలన క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు అదేవిధంగా సమాజంలో క్యాన్సర్ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించి క్యాన్సర్ వ్యాధిని తరిమికొట్టేందుకు తగిన జాగ్రత్తలు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని క్యాన్సర్ రహిత సమాజం కోసం కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డేవిడ్, అహ్మద్, వైద్యసిబ్బంది ఆశాజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అల్లూరు బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ, హెల్త్ కేర్ మెడికల్స్ ఆధ్వర్యంలో పొన్నూరు బాలాజీ హాస్పిటల్స్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అమృత గరికపాటి, పీడియాట్రిషన్ డాక్టర్ రేణు కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ అస్మా షేక్, పంటి వైద్య నిపుణులు డాక్టర్ గాయత్రి స్పందన పాల్గొని తమ అమూల్యమైన వైద్య సేవలు అందించి,ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఈ ఉచిత శిబిరమునకు 230 మంది పైగా పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారందరికీ ఉచితంగా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి బీపీ, షుగర్,థైరాయిడ్ వంటి రక్త పరీక్షలు సొసైటీ తరపున ఉచితంగా చేయడం జరిగింది అని సొసైటీ ఫౌండర్ ,ప్రెసిడెంట్ షేక్ ఫజల్ రహమాన్, ఆర్గనైజర్ జి. శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రామీణ వైద్యులు డాక్టర్ రామాచార్యులు, హెడ్మాస్టర్ పద్మారావు, పంచాయతీ సెక్రెటరీ పద్మావతి, బాలాజీ హాస్పిటల్, హెల్త్ కేర్ మెడికల్స్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రావతి సమేత భావనాఋషి స్వామివార్ల కల్యాణం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని భోగేశ్వర పేటలో వేంచేసి యున్న శ్రీభద్రావతీ సమేత శ్రీ భవనాఋషి స్వామి వార్ల 7వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివార్ల కళ్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆకురాతి వెంకటేశ్వర్రావు-రాధ దంపతులు ఈకళ్యాణ మహోత్సవం సందర్భంగా కల్యాణం లో పాల్గొని వేదోక్తంగా నిర్వహించారు.పోలన శివయ్య సిద్ధాంతి వేదమంత్రాలతో కల్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆకురాతి హనుమంతరావు, అక్కల శివ నాగేశ్వరరావు, బట్టు వెంకట శివయ్య, చిరందాసు సూర్య చంద్ర మనోహర్,ఆకురాతి సుబ్బారావు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ దామోదర్‌ను కలసిన జనసేన నేతలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం జనసేన మండల అధ్యక్షులు కేతి వెంకట మురళి, రామ్‌శెట్టి కృష్ణ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డిని శనివారం టీడీపీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి టీజీ భరత్ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధితులకు ఆర్థిక సాయం అందజేత



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలలోని అముదాలపల్లి పంచాయితీ కొమరవోలు గ్రామంలో దళిత వాడలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు గృహాలు కాలిపోగా ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శివప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం జడ్పీ టిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో కాలిపోయిన గృహాల వద్దకు వెళ్లి పరిశీలించి జరిగిన సంఘటనను బాధితుల నుండి అడిగి తెలుసుకున్నారు. మూడు గృహల వారికి ఆర్థిక సహాయం అందించి మరియు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందాల కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి బన్నా రాఘురి మురళీకృష్ణ, వీఆర్వో నాగలక్ష్మి, టిడిపి నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

## బలవర్ధకమైనది మధ్యాహ్న భోజనం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం మధ్యాహ్న భోజన పథకమని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలలోని తుమ్మలపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ, అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలు,పెదగొల్లపాలెంలోని హైస్కూల్ ను సందర్శించి పరిశీలించారు.పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు బలం కోసం ప్రభుత్వం పోర్టిఫైడ్ బియ్యం,కూరగాయలు,కోడి గుడ్లులను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.మల్లికార్జున రెడ్డి,నాగరాజు,పి ఈ టి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ఇంటిపన్నులు సకాలంలో వసూలు చేయాలి: ఎంపీడీవో



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ పాలెం(అద్దంకి), న్యూస్టుడే ఇంటిపన్నుల వసూలులో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండరాదని ఎంపీడీవో బి.సింగయ్య అన్నారు. మండలం లోని సింగరకొండగ్రామ సచివాలయాన్ని మంగళవారం సాయంత్రం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటి పన్ను వసూళ్ళ, పారిశుధ్యం కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని, బయోమెట్రిక్ విధానంలో హాజరు వేయాలని వెల్లడించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి అనువైన స్థలం కేటాయించాలి

**కలెక్టర్ మురళీకృష్ణకి వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్లు**

**కౌన్సిలర్లు ఆమోదించిన అంశంపై ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న పాలేటి రామారావుపై ఆరోపణ**



చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు చీరాలలో అనువైన స్థలం కేటాయించాలని కలెక్టర్ వెంకట మురళిని చీరాల మున్సిపల్ కౌన్సిలర్‌లు కోరారు. అజెండాలోని ఆమోదించిన అంశాల గురించి వినతి పత్రం రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో ఆమోదించింది అంశంలో ఇందులో విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీలించి తదుపరి కలెక్టర్ అనుమతి తీసుకోవాలని ఉన్న అంశాన్ని మాత్రమే కౌన్సిలర్లు ఆమోదించారని అయితే మాజీ మంత్రి పాలేటి రామారావు తనకు విగ్రహం నిర్మాణానికి అనుమతి వచ్చిందంటూ ప్రచారం చేస్తూ వైసిపి నాయకులు చేత శంకుస్థాపన చేయించటం మంచి విధానం కాదన్నారు. సుప్రీమ్ కోర్టు ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు పబ్లిక్ రోడ్స్, పేవ్మెంటు, సైడ్ వేవ్స్, ఇతర బహిరంగ ప్రదేశములలో ఎటువంటి విగ్రహాలు ఏర్పాటు చేయుట గాని, ఏవిధమైన కట్టడములు నిర్మించరాదని పేర్కొన్నారు. ఇటువంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని కౌన్సిల్ ఆమోదించిన పిదప విగ్రహ కమిటీ అనుమతి కొరకు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సురగాని లక్ష్మి, మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, సల్లూరి సత్యానందం, మల్లెల లలిత తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పైలాన్ తొలగించి విగ్రహం ఎలా నిర్మిస్తారు..?

**గడియార స్తంభం సెంటర్ వద్ద ప్రజా సంఘాల నేతలు ఆందోళన**



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 32 కోట్లతో చేపట్టిన చీరాల పట్టణ అభివృద్ధి పనులకు చిహ్నంగా చీరాల నడిబొడ్డులో ఏర్పాటు చేసిన పైలాన్ తొలగించి రాజకీయ నాయకులు విగ్రహాలు పెట్టడం సరైన పద్ధతి కాదని పలువురు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్లో అభివృద్ధి పనుల స్తూపం తొలగించి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై ప్రజా సంఘాల నేతలు అభ్యంతర వ్యక్తం చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ బుల్లిబాబు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అనుమతి, మున్సిపాలిటీ ఆమోదం లేకుండా ఎక్కడబడితే అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి శంకుస్థాపన చేయటం విడ్డూరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో దళితు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్, దళిత మహాసభ జిల్లా అధ్యక్షులు మేరిగ రమేష్‌బాబు, సోషల్ మీడియా యువ నాయకులు ఆకురాతి రేవంత్, బీసీ నాయకులు ఉప్పు చక్రపాణి, దళిత నాయకులు రిటైర్డ్ ఎంప్లాయ్ గొర్రె ముచ్చు రాంబాబు, దళిత నాయకులు కొత్తపేట పేర్లి రత్నం, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కె మౌలాలి, ఠాగూర్ సింగ్, దళిత క్రైస్తవ నాయకులు సువర్ణ రాజు, ఎం.అనిల్ కుమార్, బొనిగళ్ళ బోసు, నాయకులు, ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

# కొల్లుగీత కులస్తుల మద్యం పాలసీని సద్వినియోగం చేసుకోవాలి: ఎక్సైజ్ సీఐ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: నూతన కల్లుగీత కులస్తుల మద్యం పాలసీ గురించి వివరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీమకుర్తి ఎక్సైజ్ సీఐ ఎం సుకన్య కోరారు. మంగళవారం చీమకుర్తి ఎక్సైజ్ స్టేషన్లో సీఐ ఎం సుకన్య అధ్యక్షతన నూతన కల్లుగీత కులస్తుల మద్యం పాలసీ పై కల్లుగీత కులస్తులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ లో కల్లుగీత కార్మికులకు 10% మద్యం షాపులు కేటాయించి మరియు లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వడం జరిగిందని, జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ ఇవ్వటం జరిగిందన్నారు. ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్, చీమకుర్తి పరిధిలో మొత్తం (02) మద్యం షాప్స్ నోటిఫై చెయ్యటం జరిగింది అవి సంతనూతలపాడు మండలంలో ఒకటి (గౌడ) మరియు మద్దిపాడు మండలంలో ఒకటి (గామల) కులస్తులకు కేటాయించారు. కావున ప్రకాశం జిల్లాలోని కల్లుగీత కులస్తులు, కులధృవీకరణ పత్రము, సప్లమెంటరీ క్యాస్ట్ ( సబ్ క్యాస్ట్) సర్టిఫికెట్ నేటివిటి సర్టిపికెట్ తీసుకొని ఫిబ్రవరి 5వతేదీ వరకు Https:// hpfsproject.com/ linkలో వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, ఒక వేళ ఆఫ్‌లైన్‌లో చేసుకునే వారు వివరాలు కొరకు ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్, చీమకుర్తి నందు సంప్రదించవలెను. అదే విధంగా దరఖాస్తు చేసుకునే వాళ్ళు చీమకుర్తి స్టేషన్లో దరఖాస్తు చేసుకోవచ్చని చీమకుర్తి ఎక్సైజ్ సీఐ సుకన్య తెలిపారు.




# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భూములు కలిగిన ప్రతిరైతు తమ రైతుసేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని పెదరాజుపాలెం, కంభంపాడు గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కంది, వరి, జొన్న పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు పలు సూచనలు చేశారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి రైతుసేవా కేంద్రాల్లో రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే తమ చరవాణికి గుర్తింపు నెంబర్ వస్తున్నట్లు ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ గుర్తింపు నెంబర్ అవసరమని అదేవిధంగా ఈపంట నమోదును రైతుసేవా కేంద్రంలో ధృవీకరించుకోవాలని రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి నట్లు ఏవో వివరించారు. కార్యక్రమంలో ఎఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది ఐ.అఖిల్ బాబు, యం. రవిరాజశేఖర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కర్నూలు హైకోర్టు బెంచ్ పరిధిలో నెల్లూరు, ప్రకాశంను చేర్చొద్దు



కందుకూరు, మేజర్‌న్యూస్: నూతనంగా ఏర్పాటుచేస్తున్న కర్నూలు హైకోర్టు బెంచ్ పరిధి నుంచి ప్రకాశం, నెల్లూరు జిల్లాలను మినహాయించాలని కందుకూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు మంగళవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భౌగోళికంగానూ, కక్షిదారులు వెళ్లి వచ్చేందుకు అమరావతిలోని హైకోర్టు ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. కర్నూలు హైకోర్టు బెంచ్ పరిధిలో చేర్చితే ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు

# విగ్రహాలకు ఏర్పాటుకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదు

**– కమిషనర్ అబ్దుల్ రషీద్ –**



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలో విగ్రహాల ఏర్పాటుకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదని మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి కేవలం కౌన్సిల్ ఆమోదం మాత్రమే జరిగిందని జిల్లా కలెక్టర్ స్థాయిలో విగ్రహ కమిటీ ఉంటుందని అయితే ఆ కమిటీ నుంచి ఎవరికి ఎటువంటి అనుమతి ఇవ్వలేదని కమిషనర్ అన్నారు. అనుమతి లేకుండా విగ్రహాలు నిర్మించాలని చూస్తే వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు.

# అలగాయపాలెంలో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలోని అలగాయపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయాధికారిణి బి.తిరుమల జ్యోతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసా యాధికారిణి మాట్లాడుతూ వేరుశనగ పైరులో రైతులు సూక్ష్మధాతు లోపం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వంశీకృష్ణ పాల్గొన్నారు.



# నారాయణస్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో మంగళవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానంలో కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు పలువురు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై నారాయణస్వామి విగ్రహాన్ని నెలకొల్పి అనంతరం దేవస్థానం అర్చకులు యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రదక్షిణ చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇఓ జి.నరసింహబాబు, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నుపల్లి, ముక్తేశ్వరం గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నుపల్లి, ముక్తేశ్వరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిరహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి వ్యవసాయధికారి కుమారి మొక్కజొన్న పొలాలను సందర్శించి కత్తెర పురుగు నివారణ చర్యలు వివరించారు.తదుపరి రైతులతో మాట్లాడుతూ రబీ పంట నమోదు చివరి దశలో వున్నదనీ,రైతులు పంట వివరాలు సరిగా వున్నదని నిర్ధారించుకొని రైతులు ఇకేవైసి వేయాలని తెలిపారు. రైతులకు ప్రత్యేక గుర్తింపు నెంబర్ కొరకు అగ్రిస్టాక్ యాప్ ఇవ్వడం జరిగిందని రైతులు రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఐడి నెంబర్ జనరేట్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఎలు శ్రీనివాస్, రోజా, రైతులు పాల్గొన్నారు

# శ్రీ వివేకా డిగ్రీ కాలేజీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని, ఓవి రోడ్‌లో ఉన్న బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ నందు మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం ఆటల పోటీలలో మరియు పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు, ఛైర్మెన్ ఉన్నం భాస్కరరావు తనయుడు మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, తదితర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాస్తవాలు తెలుసుకొని ఎమ్మెల్యే కందుల మట్లాడాలి: మాజీ ఎమ్మెల్యే అన్నా



పొదిలి, మేజర్‌న్యూస్: ఇటీవల సల్లూరులో జరిగిన స్మశానంలో దహనసంస్కరణాలపై వాస్తవాలు తెలుసుకోకుండా వైసిపి వర్గీయులు సహకరించలేదనటంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారా యణరెడ్డికి తగదని వైసిపి మార్కాపురం నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం పొదిలిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. వెలగల వెంకటేశ్వర్లు అనే యాదవ కులానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. గ్రామంలోని స్మశానములో దహన సంస్కరణలు చేసేందుకు వేరే ఉన్నత వర్గానికి చెందిన వారు అడ్డుకున్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు తాసిల్దార్ ఎస్ ఐ,సి ఐ లు వెళ్ళిన సమస్య పరిష్కారం కాకుండానే పెద్దధి చేశారన్నారు. ఒక వర్గానికే కొమ్ము కాచారా, సమస్యను పరిష్కరించే దానికి చేశారా అనేది ఎమ్మెల్యే కందుల ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్రకార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి మాజీ మండల కన్వీనర్ గుజ్జుల సంజీవరెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ లు జి శ్రీనివాసులు గుజ్జుల రమణారెడ్డి మాజీ మండల కన్వీనర్ శేఖర్ రబ్బాని భాషా మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ మహబూబ్‌బాషా గుజ్జుల గిరిబాబురెడ్డి ముల్లా జాకీర్ రాముడు శ్రీనివాస్ రెడ్డి కోదం రామిరెడ్డి పాల్గొన్నారు.

## యువతకు కృత్రిమ మేధస్సు కల్పన, నైపుణ్య శిక్షణకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : యువతకు కృత్రిమ మేధస్సు కల్పనకు నైపుణ్య శిక్షణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో యువతకు కృత్రిమ మేధస్సు, సంబందిత కొత్త నైపుణ్య శిక్షణ అందించుటకు పరిశోధనలు, ప్రవేశపెట్టిన పథకాలు, నమోదయిన యువత, కేటాయించిన, వాడిన నిధులు, పరిశ్రమలకు అవసరమైన శిక్షణపై ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత సహాయక మంత్రి జయంత్‌చౌదరి వివరణ ఇచ్చారు. 2015 నుండి దేశంలోని యువతకు కృత్రిమ మేధస్సు, సంబంధిత కొత్త నైపుణ్య శిక్షణ అందించుటకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ పిఎం కౌశల్ వికాస్ యోజన పథకం ద్వారా పలు శిక్షణ అమలు జరుగుతున్నాయని చెప్పారు. 2024 నాటికి దేశంలో 36,973 మంది యువకులు కృత్రిమ మేధస్సు కోర్సులలో నమోదు కాగా, రూ.713.61 లక్షలు నిధులు విడుదలయ్యాయని, ఆంధ్రప్రదేశ్‌లోని 10 జిల్లాలలో 1,982 మంది యువకులు నమోదుతో రూ. 81.57 లక్షలు విడుదల కాగా, ప్రకాశం జిల్లాలో ఇంకా ఎవరు నమోదు కాలేదని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన శిక్షణా కోర్సులకు సంబంధించి, పరిశ్రమల నిపుణులు, విద్యా సంస్థల, రాష్ట్రాల ప్రతినిధులతో సంప్రదించి 'వృత్తి నిపుణుల పథకం', 'పి.యం. కౌశల్ వికాస్ యోజన పథకం' ద్వారా యువతకు పలు కొత్త శిక్షణా కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయుచున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.





## రక్తదానంపై యువతలో చైతన్యం రావాలి

### ఆర్టీవో కార్యాలయంలో రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, మేయర్ సుజాత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల ఆధ్వర్యంలో మంగళవారం కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఒంగోలు వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్, నగర మేయర్ గంగాడ సుజాతలు విచ్చేసి రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఈ రక్తదాన శిబిరంలో పేస్, రేజ్, క్విజ్ కాలేజీ విద్యార్థులు 61 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల ప్రతీ ఒక్కరు రహదారి భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే రక్తదానం చేసిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ. కిరణ్ ప్రభాకర్, కే. రామచంద్రరావు, ఎల్. సురేంద్ర ప్రసాద్ సహాయ మోటారు వాహన తనిఖీ అధికారులు కే. జయప్రకాష్, యు. ధర్మేంద్ర, బి. భాను ప్రకాష్ ఏవోలు డి. సుధాకర్, ఎం. శ్రీనివాసరావు , హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.





### వైభవంగా రథసప్తమి

**మొదటి పేజీ తరువాయి** డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో, సిఐ సుబ్బారావు పర్యవేక్షణలో మార్కాపురం పట్టణ ఎస్సైలు సైదుబాబు, రామ్మోహన్‌రావు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మరావు పోలీస్ సిబ్బంది పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## ర్యాంకులకు కేరాఫ్ 'శ్రీప్రతిభ'





**మొదటి పేజీ తరువాయి** విద్యావ్యవస్థకు చాలా ఉపయోగ పడుతోందన్నారు. శ్రీ ప్రతిభ విద్యా సంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను లక్ష్యంగా పెట్టుకొని ఈ విద్యాసంస్థ ఏర్పాటు చేశామన్నారు. విద్యా విధానాలతో పాటు మంచి ఆహారం వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నామన్నారు. అనంతరం అతిథుల చేతులమీదుగా 2023 టు 2024లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో అత్యధిక మార్కులు, ఎంసెట్, జెఇఇ మెయిన్స్ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ, జానపద, వెస్టర్న్ గీతాలకు ప్రదర్శించి నృత్యాల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలు వైసచైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సి.ఇ.ఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ, వలేటి తిరుపతయ్య, పాలడుగు నాగరాజు, 40వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ళ చంద్రశేఖర్, డిప్యూటి విద్యాశాఖాధికారి ఒంగోలు ఎ.చంద్రమౌళీశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఇనకొల్లు శ్రీనివాసరావు, వేమూరి ఆదిలక్ష్మి, తహసీల్దారు, సంతనూతల పాడు మండలం, శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, ముఖ్య కార్యానిర్వాహ ణాధికారి సి.ఇ.ఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ్, ప్రిన్సిపాల్ ఎ.గోపినాథ్, యం.రమేష్, ఆధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

### దర్శి, పొదిలి నగర పంచాయతీలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

జిల్లాలోని దర్శి, పొదిలి గ్రామ పంచాయతీలను నగర పంచాయతీలుగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. అప్‌గ్రేడ్ తర్వాత గ్రామ పంచాయతీల్లోని సిబ్బందిని పంచాయతీ స్థాయిని మున్సిపల్ శాఖలో విలీనం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## జీవనశైలిలో మార్పులతో క్యాన్సర్ నివారణ: కలెక్టర్ జె.వెంకటమురళి





బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ప్రజలు తప్పించుకోవాలంటే జీవన శైలిలో మార్పు రావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు జరిగాయి. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ వెంకటమురళి జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, క్యాన్సర్ ముప్పును నిరోధిద్దాం అంటూ విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినదించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. క్యాన్సర్‌ను ఎదుర్కోవడానికి ప్రజల ఆహార అలవాట్లలో మార్పు అవసరమని కలెక్టర్ చెప్పారు. చెడు వ్యసనాలు మానాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పుడే క్యాన్సర్ వ్యాధిని అరికట్టగలమన్నారు. దశలు దాటితే ప్రాణాంతకమన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై క్యాన్సర్ కు గురి కావద్దని కలెక్టర్ చెప్పారు. నిండు నూరేళ్లు జీవించాలంటే మీ ఆరోగ్యం మీ చేతిలోనే ఉందన్నారు. మీ అలవాట్లు, జీవనశైలిలో మార్పు ద్వారానే వ్యాధి వ్యాప్తిని పూర్తి స్థాయిలో అరికట్టగలమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, శారీరక శ్రమ ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రజలు చైతన్యవంతులై క్యాన్సర్ మహమ్మారిని సమాజం నుంచి పారద్రోలాలన్నారు. ఎన్నో ప్రమాదకరమైన రోగాలు, వ్యాధులు, వైరస్‌లతో మానవజాతి ఇబ్బందులు పడినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. దుర్వ్యసనాలు, మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లు, నిర్లిప్తత, అవగాహన లోపంతో ప్రజలు క్యాన్సర్‌కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి నివారణకు పూర్తిస్థాయిలో మందులు లేనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జీవనయానంలో మార్పులకు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. వ్యాయామం చేస్తూ, సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మానవ మనుగడలో వ్యాధులను అధిగమించవచ్చున్నారు. సర్వసాధారణంగా ప్రజలలో అధిక సంఖ్యలో నమోదయ్యే బిపి, షుగర్ వ్యాధులనుంచి బయటపడవచ్చున్నారు. నేటి యువత దేశం, సమాజానికి ఉపయోగపడేలా క్రమశిక్షణతో మెలగాలని ఆయన కోరారు. క్యాన్సర్ రాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి, మంచి ఆహారం తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా, మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, డిఆర్‌డిఎ పీడీ పద్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు, ఎన్‌సిడి సిడి డాక్టర్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామంలో మామిడిలో పూత పిందె దశలో తీసుకోవల సిన సస్యరక్షణపై రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైంటిస్ట్ ప్రసాద్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యాన శాఖా ధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మామిడి పూత పిందె దశలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖాధికారిణి జ్యోతి, ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టం చేసే మారుకా మచ్చల పురుగు




నగరం, మేజర్‌న్యూస్: మినుము పంటలో మారుకా మచ్చ ల పురుగు పిందె దశలో వున్న కాయలకు నష్టం చేకూరు స్తున్నందున పైరు పూత దశకు ముందుగానే 5% వేప గింజల కషాయం లేక వేప నూనె 5 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవాలని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు అన్నా రు. మం గళవారం మండల పరిధిలోని ఈదుపల్లి, పెద్దమట్లపూడి రైతు సేవా కేంద్రాల వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ రమేష్‌బాబు రైతులతో కలసి మిను ము పంటను పరిశీలించి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో ఆకుమచ్చ తెగులున్నందున దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2 ఎంఎల్ హెక్సాకొనజోల్ 10 రోజుల వ్యవధిలో రెండుపర్యాయాలు మందులు మార్చి పిచికారి చేయాలని సూచించారు. కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరా వు, వీఏఏ ఎన్. కిరణ్మయి యాదవ్, రైతులు పాల్గొన్నారు.

## ఆలమందల నుంచి పంటలను కాపాడండి మహాప్రభో!



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆరుగాలం పండించిన పంట ఆవుల మందలు నష్టం చేస్తున్నాయని పలువురు రైతు లు ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో గ్రామంలో తిరిగే ఆవుల మందులు,నేడు పంట పొలాలలో విచ్చలవిడిగా సంచరిస్తూ చేతి కింద వచ్చే అపరాల పైరును నష్టపెడు తున్నాయని ఆరేపల్లి సుబ్బారావు అనే రైతు ఆవేద వ్యక్తప రిచారు.ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని సుబ్బారావు తెలిపారు. ఇప్పటికైనా ఆవుల యజమానులు ఆవులను కట్టడి చేసి పంటపొలా లను రక్షించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## వివేక ఫాస్టర్ స్కూల్లో రథ సప్తమి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు లో ఉన్న వివేక పాస్టర్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థుల చేత సూర్య నమస్కారాలను తెలుగు ఉపాధ్యాయులు, హిందూ చైతన్య వేదిక బాపట్ల పట్టణ, మండల సంయోజక్ శ్రీ బెజవాడ వెంకటేశ్వర్లు మంత్రోచ్ఛారణతో చేయించారు.ఆ తదనంతరం ఆయన మాట్లాడుతూ ఇలా సూర్య నమస్కారాలను చేయడం వలన ఆరోగ్య ప్రదాత సూర్య భగవానుడు అనుగ్రహం తో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు.

# చేనేతకు రూ.200 కోట్లు కేటాయించడం దుర్మార్గం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా 1.60 కోట్ల మంది జీవనోపాధిని పొందుతున్న చేనేత రంగానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం రూ.200 కోట్లే కేటాయించటం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చేనేత పరిశ్రమపై ప్రత్యక్షంగా,పరోక్షంగా 1.60 లక్షల మంది ఆధారపడి జీవనం సాగిస్తుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముష్టివేసినట్లు కేవలం రూ.200 కోట్లు కేటాయించడం చూస్తుంటే చేనేత రంగంపై పాలకులకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తేటతెలమవు తుందని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ మాజీ సభ్యులు విజయ సాయి రెడ్డి గత బడ్జెట్ సమయంలో కనీసంగా చేనేతకు రూ.20 వేల కోట్లు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు.జనాభా దామాషా ప్రకారం చూసిన 10 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయుంచవల్సిన అవసరం ఉందని బాలాజీ అన్నారు. ఎన్నికల సమయంలో చేనేత రంగానికి చేనేతలకు అధిక నిధులు కేటాయిస్తామని వారి అభివృద్ధికి కృషి చేస్తామని వేదికలపై వాగ్దానాలు చేయడంతప్ప ఆచరణలో ఎక్కడ అమలు జరగలేదని బాలాజీ విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పునరాలోచించి చేనేత కార్మికులకు చేనేత పరిశ్రమకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దేశవ్యాప్తంగా చేనేత కుటుంబాలు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని బాలాజీ హెచ్చరించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు,భవన నిర్మాణ కార్మిక సంఘం వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు,చేనేత కార్మిక సంఘం నాయకులు కె.వీర మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లను పరిశీలించిన ఈవోఆర్డీ బ్రహ్మయ్య



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బాదినేనిపల్లి, రెడ్డిచర్ల, సూరవారిపల్లె గ్రామపంచాయతీలలో నెలకొల్పిన ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లను మంగళవారం స్థానిక ఈవోఆర్డి బ్రహ్మయ్య పరిశీలించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడో శనివారాన్ని స్వచ్ఛంద స్వచ్ఛ దివస్గా ప్రకటి ంచిందని, అందులో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పూర్తిస్థాయిలో వాడుకలోనికి తీసుకురా వడానికి, తద్వారా ఘన ద్రవ వ్యర్థ పదార్థాలను విభజించి వాటి ద్వారా సంపదను సృష్టించుకోవడానికి, ఏఏ రకాలైన చర్యలు చేపట్టాలో ప్రభుత్వం తెలియపరచిన విధంగా స్థానిక క్లాప్ మిత్రాల ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలియజే శారు. షెడ్ల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు లేకుండా శు భ్రపరిచి అక్కడ చెత్త సంపద తయారీ కేంద్రం బ్యానర్ను ఏర్పాటు చేసి, గ్రామంలో ఉన్న ఘన ద్రవ వ్యర్థపదార్థాలన్నీ చెత్త సంపద తయారీ కేంద్రానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకొని, పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకురావడం లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని సూచించారు. కార్యక్రమ ంలో స్థానిక కార్యదర్శులు అహల్యరాణి, కారుణ్య, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక యాంత్రీకరణ పద్ధతులతో లాభసాటి వ్యవసాయం




అద్దంకి, మేజర్‌న్యూస్: ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్ అన్నారు.మండలంలోని బొమ్మనంపాడు, జార్ల పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగ ళవారం జరిగింది. కార్యక్రమం లో ఏ.డి.ఏ. మాట్లాడుతూ డ్రోన్ ద్వారా రసాయనిక ఎరువులు మరియు పురుగు మందుల పిచికారీ ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. మండలం లో రాయితీ పై డ్రోన్ లు అంది స్తున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతులకు రైతు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రత్యేక సంఖ్యలు కేటాయించడం జరుగుతున్నదని ,ప్రతి రైతు తమ ఆధారాలను గ్రామ వ్యవసాయ సహాయకులకు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని దీని ద్వారా రాబోయే రోజుల్లో అన్నీ వ్యవసాయ పథకాలు వర్తిస్తాయని తెలిపారు.ఈ పంట నమోదు 10 వ తేదీ తో ముగియ నున్నదని, ఈ లోపు తాము సాగు చేసిన పంటలు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు వీర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుప్తనిధుల దొంగలు అరెస్ట్






దర్శి, మేజర్‌న్యూస్: గుప్త నిధులు కోసం తవ్వకాలు జరిపే ముఠాను దర్శి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సి.ఐ వై.రామారావు కథనం మేరకు శివరాజ్ నగర్ శివారులోని సాయిబాబా గుడి పక్కన గల దత్త ఆశ్రమం పక్కన గల కొండపై గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలు, గుప్తా నిధులు కోసం కొండను తవ్వుతున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ ఎం.మురళి తన సిబ్బందితో అక్కడికి వెళ్లే సరికి ఐదుగురు వ్యక్తులు గడ్డపారలతో కొండను తవ్వుతు వుండగా పోలీస్ జీపును చూసి పారిపోవటానికి ప్రయత్నిస్తున్న వెంకట శివ ప్రసాద్, పసుపులేటి వెంకటేశ్వర్లు, యర్రమాల నారాయణ రెడ్డి, సయ్యద్ చిన్న ఖాసీం, షేక్ నూర్ బాషాను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.మురళి, ఎ.ఎస్.ఐ ఎ.రాంబాబు, కె.శ్రీనివాస రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివ శంకర్, పి.శ్రీనివాసులు, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలను ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్ పురం, మొగల్లూరు తదితర సచివాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించిన ఆయన సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉం డాలని ఆదేశించారు. ఏ ఏ సమస్యల పైన ప్రజలు సచివా లయానికి వస్తున్నారో అవన్నీ పరిష్కరించే విధంగా చూడా లన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల సచివాలయ సిబ్బంది గౌరవంగా నడుచుకొని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పామూరు మండలం మాజీ కార్యదర్శి స్వర్గీయ నీ రు కట్టు మస్తానయ్య 26వ వర్ధంతి సం దర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వ ర్యంలో పేదలకు మంగళవారం దుప్ప ట్లు పంపిణీ చేశారు. మస్తానయ్య చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ రెండవ ప్రాదేశికఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్, నీరుకట్టు రసూల్, చాంద్ బాషా, ఇండ్లా నరసింహా రావు, పుప్పాల రాంమూర్తి, మస్తానయ్య కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలో జరిగిన టిడిపి నాయకుడు గృహప్రవేశ కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. పట్టణంలోని 19వ వార్డులో టిడిపి నాయకులు తిరుమల వెంకటేశ్వర్లు సోదరుడు నాగేంద్ర బాబు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పేరయ్య మృతి టిడిపికి తీరని లోటు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని త్రిపుర సుందరిపురం మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు పెరిపోగు పేరయ్య మృతి టిడిపికి తీరని లోటు అని నియోజకవర్గం తెలుగు యువతఅధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ అన్నారు. పేరయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మట్టి ఖర్చులు నిమిత్తము పేరయ్య కుటుంబానికి బాలకృష్ణ ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట ఎస్‌సి కాలనీకి చెందిన టిడిపి యువత పాల్గొన్నారు.

## ఆదాంకు నివాళులర్పించిన కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ ం వెంగళ్ విహా ర్ 12వ వార్డు నివాసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు తండ్రి రైతు కాగిత ఆదాం అనారోగ్యంతో మరణించారు. అమరా వతిలో సమావేశం పూర్తయిన వెంటనే సుధీర్ బాబు స్వగృహానికి చేరుకొని ఆదాం పార్థివ దేహానికి నివాళులు అర్పిం చారు. బాపట్ల మాజీ శాసన సభ్యుడు కోన రఘుపతి. సుధీర్ బాబు కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కేన్సర్‌ను తొలిదశలో అరికట్టవచ్చు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తొలి దశలో కేన్సర్ ను అరికట్టవచ్చుని ,అలాగే ఆహార అలవాట్లు మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని నియంత్రణ చేయవచ్చుని డి ఎం హెచ్ ఓ హెల్త్ ఎడ్యుకేటర్ సి హెచ్ పరమేశ్వరి అన్నా రు.కర్లపాలెం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆశా,ప్ర పంచ క్యాన్సర్ నివారణ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడు తూ ప్రతి ఒక్కరు ఉదయాన్నే లెవటం అలవాటు చేసికో వాలన్నారు.ఇంటి పనులను తమంతటా తామే చమట పెట్టె విధంగా చేసికోవాలన్నారు.ప్రతి ఒక్కరు ఒత్తిడికి గురి కాకుండా కొద్దీ సేపు యోగా ,ధ్యానం చేయాల న్నారు. గుట్కా ,మద్యం ,పొగాకు దూరంగా ఉండాల న్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఎం.పద్మావతి,సి హెచ్ ఓ మేరమ్మ, సూపర్వైజర్ ఇస్సాకు ,హెల్త్ అసిస్టెం ట్ లు,ఏ ఎన్ ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెల్లదోమ నివారణకు చర్యలు చేపట్టాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు రబీలో సాగు చేస్తున్న మినుము పెసర పంటలకు తెల్ల దోమ సకడం జరిగిందని దానిలో సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటలను కాపాడుకోవాలని ఏడిఏ కే.బాలాజీ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని వేముల, వేములబండ గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సాగు చేస్తున్న మినుము పెసర పంటలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎండి ఫరూక్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.స్వర్ణలత పేర్కొన్నారు. మండలంలోని జయవరం, తూర్పు నాయుడుపాలెం గ్రామాలలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు తమ వివరాలు గ్రామ సహాయకులకు అందించి ఈ పంటలో కచ్చితంగా నమోదు చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు అన్నదాత సుఖీభవ కొరకు రైతులు రిజిస్ట్రేషన్ కొరకు రైతుల తమ ఆధార్ కార్డుకి అనుసంధానమైన ఫోన్ నెంబర్ తీసుకుని తమ గ్రామంలో ఉన్న వ్యవసాయ శాఖ సహాయకులను కలిసి నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రావీణ్యం, ప్రైసీ రీమాల్, పశుసంవర్ధక శాఖ సహాయకులు లక్ష్మీనారాయణ, విస్తరణ అధికా రులు శ్రీనివాసరావు, ఎన్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# మంచివారికి ఫ్రెండ్లీ పోలీస్- చెడ్డవారికి డెత్ పోలీస్

- ఎస్పీ ఏఆర్ దామోదర్
- పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ దామోదర్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం పుల్లలచెరువు పోలీస్ స్టేషను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఎస్పీకి పుల్లలచెరువు ఎస్ఐ ఎల్.సంపత్ కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. సిబ్బంది కవాతు నైపుణ్యాన్ని ఎస్పీ పరిశీలించారు. అనంతరం ఎస్పీ స్టేషన్ ఆవరణంలో మొక్కను నాటారు. తర్వాత పరిసర ప్రాంతాలను పరిశీలించి, కోటర్స్ బిల్డింగును, క్వార్టర్స్‌లో నివసించే బిల్డింగ్ ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలం జనాభాను సదుపాయాలను రవాణాకు సంబంధించిన విషయాలను గ్రామ పెద్దలను అడిగి తెలుసుకొని వారితో కొన్ని విషయాలు సంభాషించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనాలను పరిశీలించారు. స్వయంగా సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా నడుచుకోవాలని సమస్యతో వచ్చే ప్రజలకు భరోసా కల్పించమని తెలియజేశారు. మండలంలో శాంతి భద్రతలు పెంచాలని ఎక్కడ ఎలాంటి అరాచకాలు ఇబ్బందులు గొడవలు జరగకుండా చూసుకోవాలని ఆయన వారికి సూచించారు. అలాగే ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. మండలంలో ప్రతి ఒక్క చోట ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఒక్కొక్క సీసీ కెమెరా వందమంది కానిస్టేబుల్‌తో సమానమని సీసీ కెమెరాలు వల్ల నేరస్తులను త్వరగా గుర్తించి పట్టుకోవచ్చని, సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు, యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, స్పెషల్ బ్రాంచ్ సీఐ రాఘవేందర్ రావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్‌ఆర్‌టిఐ క్యాలెండర్ ఆవిష్కరించిన సంయుక్త కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: అవినీతిని అరికట్టేందుకు సహ కార్యకర్తలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి సహకరించాలని బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పిలుపు నిచ్చారు. ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో జిల్లా టీమ్ సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లో కలిసి కేలండర్ ను అందజేశారు. సహ చట్టం హ్యూమన్ రైట్స్, లోకాయుక్త పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ గురించి జేసి వివరించారు. అలాగే సహ చట్టం నిర్వీర్యం చేస్తున్న బ్లాక్ మెయిలర్ లను గుర్తించి శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సహ చట్టం గురించి పేదలకు తెలియ జేస్తూ,చట్టాన్ని సంరక్షించుకోనే బాధ్యత తీసుకావాలని సూచించారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారీ జి.గంగాధర్ గౌడ్ ను ఎఫ్ ఆర్టీఐ టీమ్ కలసి కేలండర్ ను అందజేశారు. జిల్లాలో సహ చట్టం అమలు గురించి డి ఆర్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మద్దిబోయిన అమృత్ రాజ్, బాపట్ల పట్టణ అధ్యక్షులు కాకి హెబెల్, పట్టణ మహిళా అధ్యక్షులు కొమరోలు అమృత, నాయకులు బడుగు కిషోర్,రాము తదితరులు పాల్గొన్నారు.

## స్థల రికార్డుల పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామం ముస్లిం మైనారిటీ కాలనీ సమీపంలో సర్వేనెంబర్ 215/3 నందు 2.65సెంట్లు ప్రభుత్వభూమిని గతంలో ప్రభుత్వం ఇంటిపట్టాలు మంజూరు చేసినట్లు రికార్డులు పరిశీలించి సర్వేచేసి రికార్డులలోని లబ్ధిదారులను గుర్తించి స్థలం కేటాయించాలని మైనారిటీ వర్గాలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా మంగళవారం తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి,విఆర్వో తిరపతయ్య స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తహశీల్దార్, రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్న సమయంలో అక్కడికి రెండువర్గాలకు చెందిన మైనారిటీనేతలు వచ్చి ఒకరికొకరు ఘర్షణపడి తీవ్ర పరుష పదజాలంతో దూషించుకుని తోపులాట, ఘర్షణ జరుగుతుండటంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు రావడంతో సద్దుమణిగడంతో తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది మధ్యలోనే వెళ్లిపోయారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి వర్గం అదేవిధంగా గ్రామటిడిపి అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ వర్గం ఒకరిపై ఒకరు స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసుకున్నారు.

## మండలంలో ఎక్సైజ్ పోలీసుల దాడులు

- శంకరాపురంలో బెల్టు కేసు నమోదు
- బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని 5 మండలాలలోని 23 మద్యం షాపులలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అవకతవకలు లేకుండా వ్యాపార నిర్వహణ జరుగుతుందని ఎక్స సైజ్ సిఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఎం.ఆర్.పి రేట్ల కంటే ఎక్కువగా మద్యం అమ్మకాలు చేయడం గాని, వ్యాపార గంటలకంటే ముందు షాపులు తెరవడం గాని, రాత్రి 10 గంటల తర్వాత షాపులు తెరచి వ్యాపారం చేయడం గాని, షాపులలో లూజుగా మద్యం అమ్మడం గాని జరుగుట లేదు. కానీ గ్రామాలలో అక్కడక్కడ అనధికార మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందని, వీటిపై నిత్యం దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుత మద్యం పాలసీలో గత నాలుగు నెలల కాలంలో బెల్టు షాపుల పై దాడులు చేసి సుమారు 55 బెల్టు షాపు కేసులు నమోదు చేసి 55 మంది వ్యక్తులపై కేసులను నమోదు చేయడం జరిగిందని, సుమారు 615 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాలను నిరోధించుటలో భాగంగా ముండ్లమూరు మండలములోని పోలవరం, శంకరాపురం గ్రామంలో చేసిన దాడులలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న వెంకటేశ్వర్లు అను వ్యక్తి వద్ద నుండి 180 యం.యల్ పరిమాణము గల 10 సుమో క్లాసిక్ విస్కీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో దర్శి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఖాసిం పీరా, నాగరాజు, సురేష్ బాబు, ఖాసిం పీరాలు పాల్గొన్నారు. గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసి నట్లయితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎక్సైజ్ ఇనస్పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

## విద్యార్థులకు ఈఎంటీ టెస్ట్



బల్లికురవ, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వంతో పాటు, పలు ఎన్జీవో ఆర్గనైజేషన్లు ఏటా వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తుంటాయి.ఇదే తరహాలో మండలంలోని కొప్పరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎడ్యుకేషనల్ ఎపిఫనీ అనే సంస్థ మెరిట్ టెస్ట్ (ఈఈఎంటీ)నిర్వహించింది. ఈ టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి బత్తుల అభిరామ్ 68 మార్కులతో జిల్లా రెండోవ రాంక్ సాధించాడు. అలాగే 7వ తరగతి విభాగంలో మేకల లహరేశ్వర్ 59 మార్కులతో జిల్లా మొదటి ర్యాంక్ సాధించాడు. ఈ విద్యార్థులు వరుసగా రూ.6వేలు, రూ.5వేలు బహుమతిగా పొందనున్నారు. విజయం సాధించిన విద్యార్థులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురంశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు యస్ఎంసి, గ్రామపెద్దలు అభినందించారు.

## కూచిపూడి కుటుంబానికి నున్నా పరామర్శ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచవారిపాలెం గ్రామానికి చెందిన మద్దిపాడు మండల జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు కూచిపూడి విజయ్ ప్రసాద్‌ను మండల పార్టీ అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం పరామర్శించారు. కూచిపూడి విజయ ప్రసాద్ నాయనమ్మ కూచిపూడి సుబ్బులు మంగళవారం వేకుజావన అనారోగ్య సమస్యలతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ కమిటీ సభ్యులు సుబ్బులు పార్థిదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. కూచిపూడి విజయ ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించినటువంటి వారిలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆరేం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పొన్నం అయ్యప్ప, రెబ్బవరపు అశోక్ కుమార్, జనసేన పార్టీ నాయ కుల పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తోంది'




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గొల్లపల్లి, దూపాడు గ్రామాల్లో త్రిపురాంతకం మండల వ్యవసాయ శాఖ అధికారిణి నీరజ సిబ్బంది షేక్ మసూద్ బాషా మాదాసు వెంకటేశ్వర్లు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులు విధిగా ఈ-క్రాప్ నమోదు చేసు కోవాలని రైతులకు ఏఓ నేరుగా చెప్పా రు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలి ంచారు. వ్యవసాయ అధికారిని నీరజ సిబ్బందితోపాటు రైతులు కూడా పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ సంగం డైరీ ఆవిష్కరించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా గ్రామీణ నీటి సరఫరా సంస్థ ఇంజనీర్ల సంఘం డైరీ ఆవిష్కరించారు బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి. ఎస్ ఇ అనంతరాజు, డిఇ లు, ఏఇ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి: డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు అదేవిధంగా వివిధ శాఖలకు సంభందించి సర్వేలు తదితర ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి, డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి అధికారు లకు సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివా లయ సిబ్బందితో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు ప్రభుత్వ సర్వేల వివరాల సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈసం దర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన వికలాంగుల పింఛన్ల పరిశీలన సక్రమంగా నిర్వహించి అనర్హుల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేయాలని అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చూడాలని స్వయంఉపాధి పథకం కింద వివిధ కార్పొరేషన్ల ద్వారా ఋణాలు మంజూరు దరఖాస్తులు కంప్యూటరీకరణ ప్రక్రియ ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధ ంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు కృషిచే యాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ పి.వెంకటే శ్వర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంధ విద్యార్థులకు విజేత విద్యాలయం ఆర్థిక సాయం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: రెడ్డి పాలెం విజేత విద్యాలయం అంధ విద్యార్థులు కళాకారుల కోసం పిట్టలవానిపాలెం మండలంలోని రెడ్డిపాలెం లో గల విజేత విద్యాలయం విద్యార్థిని విద్యార్థులు నర్సరీ నుండి పదవ తరగతి వరకు చిన్నారులు అందజేసిన ఆర్థిక సహాయం నగదును 90,799 రూపాయలకు రసీదును పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీనివాసరావు కు సంస్థ నిర్వాహకురాలు సుమ అందజేశారు1,2,3బీ 1 నుండి 5వ తరగతి వరకు టాప్ 1,2,3బీ 6 నుండి 10 వ తరగతి వరకు టాప్ 1, 2, 3. పిల్లలకు సంస్థ వారు జ్ఞాపికలు ప్రదానం చేశారు.



# ప్రపంచ వ్యాప్తంగా దేశ ఖ్యాతిని చాటి చెప్పిన శివారెడ్డి

- ఇండియాను విశ్వ విజేతగా నిలిపిన శివారెడ్డి
- ఆంధ్ర జాతీయ ఆణిముత్యం శివ రెడ్డి
- జాతీయ ఖోఖో క్రీడా కారుడు శివారెడ్డికి ఈదర గ్రామస్తులు ఘన స్వాగతం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా దేశ ఖ్యాతిని ఖోఖో క్రీడాకారుడు పోతిరెడ్డి శివ రెడ్డి చాటి చెప్పారని రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీత రామిరెడ్డి అన్నారు. ఆంధ్రజాతీయ ఖో ఖో క్రీడా కారుడు పోతి రెడ్డి శివ రెడ్డికి ప్రజలు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈదర గ్రామానికి చెందిన పోతిరెడ్డి గురువారెడ్డి, కోటేశ్వరమ్మా దంపతుల పెద్ద కుమారుడు శివారెడ్డి గత నెలలో 13 నుండి ఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఖోఖో ప్రపంచకప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలో ఇండియా టీంను విశ్వ విజేతగా నిలిపారు. శివ రెడ్డి స్వగ్రామమైన ఈదరలో పౌర సన్మానించారు. వేంపాడు ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి శివ రెడ్డి ఫ్ల కార్డులు చేత బట్టి, పూలు చల్లుకుంటూ, బాణా సంచా కాలుస్తూ ఈదర వరకు ఘన స్వాగతం పలికారు. ఇండియాను విశ్వ విజేతగా నిలిపిన శివారెడ్డికి గ్రామస్థులు, పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖో ఖో సంఘము కార్యదర్శి కాశీ విశ్వనాధ రెడ్డి, పి.ఈ.టి కె.రాముడు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను బిడ్డలుగా చూసుకున్న నీరుకట్టు మస్తానయ్య



పామూరు, మేజర్‌న్యూస్: ఎర్రజెండా కింద ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలాగా చూసుకుంటూ కార్యకర్తలే బిడ్డలుగా సిపిఐ పార్టీ బలోపేతానికి తుది శ్వాస వరకు కృషిచేసిన స్వర్గీయ సిపిఐ పామూరు మండల మాజీ కార్యదర్శి నీరుకట్టు మస్తానయ్య చిరస్మరణీయుడని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం నీరుకట్టు మస్తానయ్య 26 వ వర్ధంతి వేడుకలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. కందుకూరు రోడ్డులోని నీరు కట్టు మస్తానయ్య స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గుజ్జుల ఎలమందారెడ్డి భవనంలో వర్ధంతి వేడుకలు పాలపర్తి మస్తాన్ రావు అధ్యక్షతన నిర్వహించారు.సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన మస్తానయ్య పట్టణంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఆయన చేసిన సేవకులకు శాశ్విత గుర్తింపుగా కందుకూరు రోడ్డులో ప్రజల సహకారంతో స్థూపమును నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు, పాలపర్తి మస్తాన్ రావు, రాగిపాటి సూరిబాబు, ప్రసాద్, ఆకుల మోహన్ రావు,యర్రి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- గిట్టుబాటు ధరలు లేక విలవిలాడుతున్న బర్లి పొగాకు రైతులు.
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య



పంగులూరు, మేజర్ న్యూస్: క్వింటా పొగాకు 15000 నుండి 20 వేల వరకు కొంటామని బర్లీ పొగాకు రైతులను ఊరించి, నమ్మించిన ప్రైవేట్ కంపెనీలు చివరకు మొత్తం సిండికేట్ అయ్యి, ధరలు తగ్గించి బర్లి పొగాకు సంక్షోభానికి తెర తీశాయని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బాధ్యత తీసుకొని ప్రవేట్ కంపెనీల ద్వారా పొగాకు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయించాలని, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. కృష్ణయ్య డిమాండ్ చేశారు.పంగులూరులోని విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. కంపెనీల మాటలు నమ్మిన రైతులు ఇతర పంటలను వదిలేసి పొగాకు పంట అధికంగా సాగు చేశారని, రైతులు భారీగా నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. మంగళవారం సాయంత్రం . బర్లీ పొగాకు రైతులు ఎకరాకు లక్షా,20, వేల నుండి లక్ష యాభై వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని, అయితే కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉందని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం ఈ సంవత్సరం 62,735 ఎకరాల్లో రైతులు పొగాకు సాగు చేయగా, అనధికారికంగా మరో 40 వేల ఎకరాల్లో పొగాకు పంటను సాగు చేసినట్లు తెలుస్తుంది. మొత్తం లక్ష ఎకరాల్లో ఈ సంవత్సరం రైతుల పొగాకు పంట వేశారని చెప్పారు. .కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని, గుర్తింపు కార్డు లేకపోవడం వలన ఈ క్రాప్ చేయించుకోవటానికి గాని నష్టపరిహారం తీసుకోవడానికి గాని అవకాశం లేకుండా పోతుందని చెప్పారు. కౌలు రైతులు అన్ని విధాలా నష్టపోతున్నారని వినోద్ బాబు అన్నారు. ఈ ప్రభుత్వంలో కౌలు రైతుకు రక్షణ లేదని, వ్యవసాయాన్ని రైతులను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు రాయిని వినోద్ బాబు, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి. ఆదుంసాహెబ్, కౌలు రైతు రాయిని కిరణ్, డాక్టర్ మంచాల రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యడవల్లి, గంటవానిపల్లె గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి, గంటవాని పల్లె గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు, పిఎం కిసాన్ ఈ పంట నమోదు, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల వలన ఉపయోగాలు గురించి రైతు లకు తెలియజేసారు. గ్రామాలలో సాగుచేసిన మిరప, బత్తా యి, బొప్పాయి పంటలను సందర్శించి రైతులకు సూచ నలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, విహెచ్ఎ సంధ్యా బాయి. ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది ఆనందరావు, రాజయ్య, రవి రైతులు పాల్గొన్నారు.

## జడ్పి పాఠశాల అదనపు గదులకు భూమి పూజ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల చిన్న దోర్నాల పాఠశాల అభివృ ద్ధి, అదనపు వసతుల ఏర్పాటుకి భూమి పూజ నిర్వహించడం జరిగింది. సరస్వతి దేవి విగ్రహం, మందిరం, సభావేదిక నిర్మాణంకి శ్రీకారం చుట్టారు. ఈ కార్య క్రమంలో మండల విద్యా శాఖధికారులు మస్తాన్ నాయక్, కొండలరావు, గ్రామ సర్పంచ్ గుండారెడ్డి, పోలమ్మ భర్త వెం గళరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ సుబ్బారావు, గుండారెడ్డి మల్లిఖార్జున రెడ్డి, పాలకీటి శ్రీనివాసులు, గాలి రాజు, గాదె కాశీరావు, వద్దిపాటి శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోడపాడు చెరువు అభివృద్ధి పనులను ప్రారంభం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూ స్: మండలంలోని బోడపాడు గ్రామ చెరువు అభివృద్ధి పనులను టిడిపి నాయకులు నీటి సంఘం అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, బోడపాడు గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బోడపాడు చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని బోడపాడు గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.

## గీత కులాలకు మద్యం దుకాణాల కేటాయింపు

కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభంలో ఎక్సైజ్ శాఖ గీత కులాలకు మద్యం దుకాణాల కేటాయింపు గురించి ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కంభం ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ ఇన్స్పెక్టర్ ఈ సందర్భంగా స్టేషన్‌కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. కంభం పరిధిలో రెండు మద్యం దుకాణాలు గీత కులాలకు కేటాయించడం జరిగినది. బేస్తవారిపేట మండలం గౌడ్-లైసెన్స్ ఫీజు 50శాతం మాత్రమే, ప్రస్తుతం ఉన్న షాపు లైసెన్సులతో పోలిచినట్లయితే అర్ధవీడు మండలం గౌడ - లైసెన్స్ ఫీజు 50శాతం మాత్రమే ప్రభుత్వ నిబంధనల మేరకు వారు షాపులకు టెండర్లు వేయవచ్చని అయితే ప్రకాశం జిల్లాలో ని ఏ షాపుకు అయినా ఆ కేటగిరీ వ్యక్తి మాత్రమే అప్లై చేయవలెను. ఎన్ని అప్లికేషన్స్ అయినా వేయవచ్చును. ఒక జిల్లాకు సంబంధించిన వ్యక్తి మరొక జిల్లాలో అప్లికేషన్ వేయకూడదు. లాటరీలో ఎన్ని షాపులు వచ్చినా కూడా ఒక షాపు మాత్రమే సదరు వ్యక్తికి కేటా యించడం జరుగుతుంది. అదేవిధంగా అప్లికేషన్ దారులు సబ్ క్యాస్ట్ సర్టిఫికె ట్‌ను వారి మండలాల్లో గల తాసిల్దార్ కార్యాలయం తీసుకోవలెను. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు దరఖాస్తు రుసుము 2 లక్షలు అన్ లైన్ ద్వారా, బ్యాంకుల నుంచి డిడిల రూపంలో చెల్లిం చవలె ను. ఈ నగదు పూర్తిగా నాన్ రిఫండ బుల్ నగదని దరఖాస్తు దారులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

# రాజ్యాంగంపై విద్యార్థుల్లో అవగాహన పెరగాలి

- ప్రిన్సిపల్ డా. నటరాజకుమార్
- ఈనెల 8న ఉమ్మడి ప్రకాశం వ్యాప్తంగా ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు
- ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు ఈనెల 8న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నట్లు ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నటరాజ కుమార్ తెలిపారు. మంగళవారం ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ఉమ్మడి ప్రకాశం జిల్లాలో న్యాయ విద్యను అందించేందుకు 3 సంవత్సరాల ఎల్ఎల్‌బి కోర్సుతో 1990లో ప్రారంభమైందన్నారు. 2000-01 విద్యా సంవత్సరం నుంచి 5 సంవత్సరాల బిఏ ఎల్ఎల్‌బి కోర్సును అందిస్తుందన్నారు. గత 35 సంవత్సరాలుగా ప్రకాశం, ఇతర జిల్లాలోని విద్యార్థులకు న్యాయ విద్యను అందించటంతో పాటు అనంతరం ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత విద్యా విధానాన్ని అనుసరిస్తుందన్నారు. భారత రాజ్యాగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటర్ విద్యార్థులకు 'భారత రాజ్యాంగం-పర్యావరణ పరిరక్షణ అంశంపై, డిగ్రీ విద్యార్థులకు 'భారత రాజ్యాంగం - ప్రాథమిక హక్కులు అంశంపై తెలుగు/ ఆంగ్ల మాధ్యమాలలో వ్యాసరచన పోటీ,వ్యాసరచన పోటీల ఈనెల 8వ తేదీ మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో జరుగుతుందన్నారు పోటీలలో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా సంబంధిత కళాశాల ప్రిన్సిపల్ నుంచి స్టడీ సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు. కళాశాలల నుంచి పోటీలో పాల్గొనే విద్యార్థులకు సంఖ్య పరిమితి లేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మొదటి బహుమతి రూ.10,116లు, ద్వితీయ బహుమతి 7,116లు, తృతీయ బహుమతి రూ.5,115లు, డిగ్రీ విద్యార్థులకు మొదటి బహుమతి రూ.10,116లు, ద్వితీయబహుమతి 7,116లు, తృతీయ బహుమతి రూ.5,115లు అందజేస్తామన్నారు. పోటీలో పాల్గొన్న ఇంటర్ విద్యార్థులు 10 మంది, డిగ్రీ విద్యార్థులు 10మందికి ఒక్కొక్కరికి రూ.1,116లు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. ఆయా ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ విద్యార్థులు పంపించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు బి. ప్రతిమ 7569007217, సిహెచ్ ఝాన్సీరాణి 9705494040, ఎస్.శ్రీలక్ష్మి 78160 66138, కె.పద్మ 7416437477 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల డైరెక్టర్ బత్తిన మహేష్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి దినోత్సవంపై అవగాహన ర్యాలీ



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ప్రపంచ క్యాన్సర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కందుకూరు రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య కేంద్రం డాక్టర్ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య కృష్ణ మాట్లాడుతూ మంచి సమతుల ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేస్తూ జంక్ ఫుడ్, మద్యపానం ధూమపానంకు దూరంగా ఉంటే క్యాన్సర్‌ను నివారించవచ్చునన్నారు. మహిళలకు రొమ్ము గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ అధికంగా వస్తున్నాయని, వీటిని త్వరగా గుర్తించేందుకు ఓరల్ సర్వైకల్ పరీక్షలు ద్వారా రొమ్ము క్యాన్సర్లు గుర్తించవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసుధాలీ విజయమ్మ, రాజమ్మ, సంపూర్ణమ్మ, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

## మూలగుంటపాడు రీసర్వే సమస్యపై విచారణ



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మూలగుంటపాడు గ్రామంలో జరిగిన రీసర్వే, ఎల్పీ నెంబర్ సమస్యతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు మీకోసం కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్‌కు అర్జీను రూపంలో విన్నవించారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కలెక్టర్ వర కుమార్,స్థానిక తహసిల్దార్ టి.రవికుమార్, రెవిన్యూ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రీ సర్వేపై వచ్చిన సమస్యలను స్వయంగా తెలియజేసారు. పూర్తిస్థాయిలో సర్వే సమస్యను పరిశీలించి త్వరగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించేందుకు చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాదు, టిడిపి నాయకులు చిగురుపాటి గిరి, నరాల సుధాకర్, మల్లికార్జున, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## 10 లీటర్ల నాటుసారా స్వాధీనం, ఇద్దరు అరెస్ట్

వేటపాలెం, మేజర్‌న్యూస్: సాధారణ తనిఖీలలో భాగంగా మంగళవారం వివేకానంద కాలనీ వైపు వెళ్ళగా ఆ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు అనుమానితంగా ఉండి పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిని పట్టుకుని, అక్కడ పరిశీలించగా నాటు సారా తయారు చేస్తున్నట్లు గమనించడం జరిగిందన్నారు. తనిఖీల్లో ప్లాస్టిక్ చెరకులో 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా మనుపాటి మాధవరావు సూచనల మేరకు బోగిరి భరత్, లాజరు అనే ముగ్గురు ఈ సారా తయారు చేస్తున్నామని తెలిపారన్నారు. వీరిద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని, మూడవ వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఈ దాడిలో పోలీసు సిబ్బంది కూడా సహకరించినట్లు వేటపాలెం ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

## సీసీ రోడ్లు పరిశీలన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం గ్రామపంచాయతీలో నిలోఎస్సీ కాలనీలో వేస్తున్న సిసి రోడ్లను హనుమంతుని పాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్డు నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా మండలంలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లను వేయడం జరుగుతుందని నాణ్యతతో కూడిన పరిమాణాలతో రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి వెంకటసుబ్బయ్య, పెంచికల రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంపీడీవోగా డిఎస్‌వి.ప్రసాద్



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల ఎఫ్.ఎ.సి ఎంపీడీవోగా డి.ఎస్.వి ప్రసాద్‌ను నియమిస్తూ సీఈఓ కార్యాలయం నుండి మంగళవారం మధ్యాహ్నం ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న వి. జ్యోతి 5 నెలల పాటు శిక్షణకు వెళ్ళగా ఆమె స్థానంలో కార్యాలయంలో ఏ.ఒగా పనిచేస్తున్న డి.ఎస్.వి ప్రసాద్‌ను నియమించారు.

## గ్రామాల అభ్యున్నతికి కృషి చేయండి: ఎంపీడీవో




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: గ్రామాల అభ్యున్నతకు సర్పంచులు, కార్యదర్శులు ఐక్యంగా పాటుపడాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్‌బాబు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు, చేపట్టవలసిన పనులుపై ముందస్తుగా సర్పంచులతో, కార్యదర్శులు సమీక్షించాలని పేర్కొన్నారు. మండలంలో బోర్లు రిపేర్లకు ఎంపీపీ విజయ అధ్యక్షతన ఆరు లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు త్వరలో అన్ని గ్రామాల్లో ఆయా సిబ్బందితో చెడిపోయిన బోర్లకు మరమ్మత్తులు చేపట్టనున్నట్టు ఎంపీడీవో తెలిపారు. గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు సర్పంచులు, ఎంపీటీసీలను, అధికారులు తప్పక ఆహ్వానించాలని ఎంపీపీ బుడంగుంట విజయ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు తన్నీరు రాగమ్మ, మండవ సులోచన, ఎంపీటీసీలు వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, సుజాత, రంతుల్లా, సర్పంచులు దర్శి నాగమణి, బి.కోమలి, జె.గౌతమి, ఈ.విజయలక్ష్మి, ఎం.శైలజ, తలారి వెంకట్రావు, ఓ.బలరాం రెడ్డి, బొడ్డు. రామారావు, పలు శాఖల జేఈలు. వీరాంజనేయులు, రమణారెడ్డి, మధుసూదన్ రావు, కృష్ణ, ఏవో పావని, ఏపీవో వాసంతి, ఏపీఎం బాబురావు, ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు నాగలక్ష్మి, పార్వతి బాయ్, వైద్యులు శ్రావ్య, ఆరోగ్య శాఖ ప్రతినిధులు ప్రసాదు, శేషారావు, ఎంఈఓ లు వెంకారెడ్డి, చంద్రమౌళేశ్వర్లు, పశువైద్యాధికారి ప్రతాపరెడ్డి, మహిళా ప్రాంగణ ప్రతినిధి శాంత కుమారి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టి.కొప్పెరపాడు, టి.తక్కెళ్ళపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది



మార్టూరు, మేజర్‌న్యూస్: విత్తనాల ద్వారా ఆశించే పురుగులు తెగులను నివారించడానికి విత్తనశుద్ధి చేయాలని మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.వి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని టీ కొప్పెరపాడు, టీ తక్కెళ్ళపాడు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు కె.వి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి తో కలిసి రైతులు సాగుచేసిన శనగ, మిరప మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించారు. విత్తనాల ద్వారా ఆశించే పురుగులు, తెగుళ్ళను నివారించుటకు అదే విధంగా మొలకదశలో నేలలో ఉండే కీటకాలు, శిలీంద్రాల నుంచి విత్తనాలను కాపాడుటకు విత్తనాలను సరైన పద్ధతిలో విత్తన శుద్ధి. చేయాలని శ్రీనివాసరావు రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ శనగ పంటలో వచ్చు ఎండు తెగులును పంట మార్పిడి పద్ధతి ద్వారా నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి రైతులతో మాట్లాడుతూ స్వచ్ఛంద పంటల బీమా చేయించు కున్న ప్రతి రైతు తప్పనిసరిగా మీ రైతు సేవ కేంద్ర అధికారులు కలిసి పంట నమోదు చేయించుకోవాలని లేని ఎడల భీమ వర్తించదని తెలిపారు. ఈసమవేశం లో ఆర్.బి.కె అధికారి సునీత,మార్కెటింగ్ శాఖ వారు, నాయకులు రవికుమార్ పచ్చ శ్రీనివాసరావు , రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తెల్లబాడు జిల్లా పరిషత్ పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ను మంగళవారం బహుకరణ చేశారు. పాఠశాలలో గణిత అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కోమటినేని శకుంతల తన తండ్రి కోమటినేని సుబ్బారావు జ్ఞాపకార్థం కంప్యూటర్ ప్రింటర్‌ను స్కూలుకు బహుమతిగా ఇచ్చారు.



## ప్రకాశం జిల్లాను అమరావతి హైకోర్టులో కొనసాగించాలి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: కర్నూలులో నూతనంగా ఏర్పాటు అయ్యే హైకోర్టు బెంచ్‌లో ప్రకాశం జిల్లాను మినహాయించి, అమరావతి హైకోర్టులో కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా న్యాయ విభాగం అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒంగోలు నుండి అమరావతి హైకోర్టుకు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, కర్నూల్ హైకోర్టుకు వెళ్లాలంటే ఒక బస్సు సౌకర్యం మాత్రమే ఉన్నదని, అదేవిధంగా ఒంగోలు నుండి కర్నూలుకు వెళ్లాలంటే 128 కి.మీ దూరం ప్రయాణం చేయాలంటే కక్షిదారులు, న్యాయవాదులకు డబ్బు, సమయం వృధా అవుతుందని, దానిని దృష్టిలో ఉంచి కర్నూల్ బెంచ్ నుండి ప్రకాశం జిల్లాను మినహాయించాలని కోరారు.